ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మిస్తాయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 16TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 197 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 16 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 197 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

హైదరాబాద్,అక్టోబర్15 తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా-పసిఫిక్' ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా పరిగణించే 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆహ్వానం పలికారు. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం గమనార్హం. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సదస్సు జరగనుంది. ఈ రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించ నున్నారు.

## ఉరితీతా.. ప్రాణాంతక ఇంజక్షనా?

**మరణశిక్ష అమలులో పాతవిధానమే .. సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ**



**న్యూఢిల్లీ, అక్టోబర్15 :** (అక్షరం న్యూస్) మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో

➤ మిగతా 2వ పేజిలో..

## మావోయిస్టులకు వరుస దెబ్బలు

- సిఎం ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మల్లోజుల
- అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు
- నేడు ఛత్తీస్ గడ్ సిఎంముందు లొంగిపోతారని ప్రచారం
- సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది లొంగుబాటు



**నాగపూర్/హైదరాబాద్, అక్టోబర్15 :** (అక్షరం న్యూస్) ఏరివేత తప్పదు..లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హోంమంత్రి హెచ్చిరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా లొంపోతున్నారు. లొంగిపోయిన వారు బతికిపోతే..లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో

➤ మిగతా 2వ పేజిలో..

## జూబ్లీహిల్స్‌లో సాకులు వెదుకుతున్న బిఆర్ఎస్

**ఓటమి భయంతో ముందే కుంటిసాకులు: శ్రీధర్ బాబు**



**హైదరాబాద్,అక్టోబర్15 :** (అక్షరం న్యూస్)జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతో బిఆర్ఎస్ రకరకాల ప్రచారాలు చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.దేశంలో ఓట్ల చోరీ జరిగిందని

➤ మిగతా 2వ పేజిలో..

## పాతనేరస్థుడి ఘాతుకం

**మహిళపై అత్యాచారం..ఆపై హత్య**

**మెదక్, అక్టోబర్15 :** (అక్షరం న్యూస్) ఎలాగూ జీవితఖైదు పడటం ఖాయం.. రెండు రోజుల్లో జైలుకెళ్లాల్సిందే.. ఈ లోపు మళ్లీ తప్పు చేస్తే పోయిదేముందిలే అనుకున్నాడో పాత నేరస్తుడు. బరితెగించి ఓ మహిళను కోరిక తీర్చాలని బలవంతపెట్టాడు. ఆమె ఒప్పుకోక పోవడంతో అత్యాచారం చేశాడు. అనంతరం చిత్రహింసలు పెట్టి చంపేశాడు. మెదక్ జిల్లాలో కూలీ పని

➤ మిగతా 2వ పేజిలో..

## బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

- కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
- రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేదు
- పార్లమెంటులో బిల్లు పెడితేనే సాధ్యం
- బిజెపి, కాంగ్రెస్ పార్టీలతోనే ఇది సాకారం
- కృష్ణయ్యకు స్పష్టం చేసిన కెటిఆర్



**హైదరాబాద్, అక్టోబర్15** (అక్షరంన్యూస్) బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ-ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరపున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరపున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు

## కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**స్కూటీని ఢీకొన్న టిప్పర్... ముగ్గురు దుర్మరణం**

**కామారెడ్డి,అక్టోబర్15 :** (అక్షరం న్యూస్) భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 44వ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్, స్కూటీని ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికుల ద్వారా సమచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసుల కథనం ప్రకారం.. భిక్కనూరు మండలం జంగంపల్లి వద్ద ఉన్న 44వ జాతీయ రహదారిపై ఎలక్ట్రిక్ స్కూటీపై నలుగురు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్ స్కూటీని ఢీకొట్టింది. దీంతో 3 సంవత్సరాల బాలుడు, మహిళ, వృద్ధుడు అక్కకక్కడే మృతి చెందగా.. ఆరు నెలల పాప పరిస్థతి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ పాపను కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

➤ మిగతా 2వ పేజిలో..

## నేటి ప్రధాని పర్యటన షెడ్యూల్ విడుదల

**అమరావతి, అక్టోబర్15 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇప్పటికే షెడ్యూల్ ఖరారైంది. అధికారిక సమాచారం ప్రకారం..

## బిసి జపం చేస్తూ..ప్రజలకు మోసం

**మరోమారు కిషన్ రెడ్డిపై రాజాసింగ్ విమర్శలు**

**హైదరాబాద్, అక్టోబర్15 :** 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం తాజాగా మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా, భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారు. తెలంగాణలో చిన్న ఎన్నికల గాని పెద్ద ఎన్నికల గాని వస్తే బీసీలనే మర్చిపోతారని రాజాసింగ్ ఆరోపించారు. బీసీలు మన తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపట ఎక్కడున్నారో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదు. నేను హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీరు ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి, బీసీ సమాజానికి మీరు మోసం చేస్తారు. అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది.' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మాటల తూటాలను వదిలారు. మంగళవారం కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణలు చేశారు. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిజీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? జూబ్లీ హిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా? కాంగ్రెస్‌ను గెలిపిస్తారా..? అని సోషల్ మీడియాలో మిమ్మల్ని జనాలు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉందా ' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.

## పరకామణి దొంగలు

## బయటకు వస్తారు: భాను ప్రకాశ్

**తిరుపతి,అక్టోబర్15 :** వైకాపా హయాంలో తిరుమలలో నిబంధనలు అతిక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరించారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. పరకామణి వ్యవహారం ఇందులో భాగమన్నారు. తిరుమలను తమ ఆదాయవనరుగా మార్చుకుని శ్రీవారికే శఠగోపం పెట్టారని మండిపడ్డారు. వారి పాపం పండిందని అన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తితిదే ఛైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి చేయకూడని పనులన్నీ చేశారని ఆరోపించారు. 2023లో పరకామణి కేసును పక్కదారి పట్టించారు. కేసును లోక్ అదాలత్‌కు పంపడంలో భూమన కీలకపాత్ర పోషించారు. అధికారులపై తీవ్ర ఒత్తిడితో లోక్ అదాలత్‌లో రాజీ చేయడం దారుణం. హుండీని దోచేసిన వ్యక్తి ఆస్తులను బలవంతంగా రాయించుకున్నారు. పరకామణి కేసులో అసలు పాత్రధారులు త్వరలో బయటపడతారని పేర్కొన్నారు. ఇందులో ఎవరెవరి పాత్ర ఉందన్నది త్వరలో తేలుతుందన్నారు.

## కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే

**కూటమి ప్రభుత్వంలో అద్భుతమైన అభివృద్ధి**

**కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర భేటీ**

**విజయవాడ,అక్టోబర్15 :** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైకాపా నేతలు రాష్ట్రంలో అస్థిరత తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే జరగడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. నకిలీ మద్యం కేసు, జిల్లాలో తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అన్ని మద్యం దుకాణాల వద్ద లిక్కర్ చెకింగ్ డివైజ్ పెడుతున్నామని, సామాన్యుడు కూడా తనిఖీ చేసుకోవచ్చన్నారు. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించి.. ప్రజలను భయాందోళనలకు గురిచేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ జే బ్రాండ్స్ పెట్టి నకిలీ మద్యంతో దోపిడీ చేశారని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంటే.. వైకాపా దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మద్యం కేసులో నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు జైల్లో ఉండగా.. జోగి రమేశ్ పేరు చెబుతాడని ఎలా తెలుసని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రశ్నించారు. జోగి రమేశ్ తన సొంత సామాజికవర్గం వారి దగ్గర డబ్బులు తీసుకుని షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పించాడని ఆరోపించారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, సీనియర్ నేత నెట్టెం రఘురాం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటన కొత్త అవకాశాలకు ద్వారం

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం**

**సహచర మంత్రులతో సమీక్షించిన అచ్చన్నాయుడు**

**కర్నూలు,అక్టోబర్15 :** ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రిపేర్కొన్నారు.
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సహచర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి , కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని మోదీ నేడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.10 శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్ లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ హెలీప్యాడ్ కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

# బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

**మొదటిపేజీ తరువాయి..** మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బ్జడెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ప్లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోడీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా బీసీ రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగితేనే ప్రభుత్వాలు, పార్టీలు స్పందిస్తాయన్నారు. 'ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం దశాబ్దాలు నడిచింది. అన్నాదమ్ముల మధ్య వాటాలు ఎప్పటికైనా పంచాల్సిందే. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ఎప్పటికైనా తప్పదు. ప్రజల మధ్య విభేదాలు పెరగకముందే సామరస్యంగా పరిష్కరించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు సహకరించాలి' అని పిలుపునిచ్చారు.

# మావోయిస్టులకు వరుస దెబ్బలు

**మొదటిపేజీ తరువాయి..** పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి. మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు. ఇదిలావుంటే ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.

# ఉరితీతా.. ప్రాణాంతక ఇంజక్షనా?

**మొదటిపేజీ తరువాయి..** ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

# నేటి ప్రధాని పర్యటన షెడ్యూల్ విడుదల

**మొదటిపేజీ తరువాయి..** ప్రధాని మోదీ గురువారం ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సున్నిపెంట వెళ్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. అక్కడ ఉదయం 11.15 గంటలకు శ్రీ భమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుంటారు. స్వామివార్ల దర్శనం అనంతరం మధ్యాహ్నం 12.10 గంటలకు శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని ప్రధాని సందర్శిస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తరువాత ప్రధాని మోదీ మళ్లీ సున్నిపెంటకు చేరుకుంటారు. అటునుంచి హెలికాప్టర్‌లో నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ ఎలిప్యాడ్ వద్దకు వెళ్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తరువాత మధ్యాహ్నం 3 గంటలకు అక్కడ నిర్వహించే భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. ఈ సభ అనంతరం 4.50 నిమిషాలకు కర్నూలు ఎయిర్‌పోర్టుకు వెళ్లి.. అక్కడి నుంచి ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.

## జూబ్లీహిల్స్‌లో సాకులు వెదుకుతున్న బిఆర్ఎస్

**మొదటిపేజీ తరువాయి..** చెప్పిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే బీఆర్ఎస్ నేతలు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితా తయారు చేసిందే గత బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రామరాజ్యమని అభివర్ణించారు. తెలంగాణలోని ప్రజలందరూ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రుల మధ్య వివాదాలు లేవని స్పష్టం చేశారు. తాను సీనియర్ కాంగ్రెస్ వాదినని చెప్పుకొచ్చారు. తనకి నీచ రాజకీయం చేసే శక్తి లేదు.. యుక్తి అంతకన్నా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను పార్టీని నమ్ముకొని ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లో బుధవారం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. పార్టీని నమ్ముకోకుండా అటు, ఇటు పోయే వ్యక్తిని తాను కాదని స్పష్టం చేశారు. తాను పార్టీని బలోపేతం చేసే వ్యక్తినని చెప్పుకొచ్చారు.

# పాతనేరస్థుడి ఘాతుకం

**మొదటిపేజీ తరువాయి..** ఇప్పిస్తానని నమ్మించి తీసుకెళ్లి హత్యాచారానికి పాల్పడిన ఘటనలో ఈ సంచలన విషయం బయటపడింది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సేవాలాల్ తండాకు చెందిన ఫకీర్ నాయక్ సంగారెడ్డి జిల్లా అంబోజిగూడలో నివాసం ఉంటున్నాడు. గతంలో మెదక్‌లో ఓ మహిళను అత్యాచారం చేసి చంపేశాడు. దీనితో పాటు ఫకీర్ నాయక్‌పై మరో ఏడు కేసులు ఉన్నాయి. ఇందులో హత్యాచారం కేసు విచారణ ఇటీవల ముగిసింది. అక్టోబర్ 13వ తేదీన తీర్పును రిజర్వ్ చేశారు. అందులో తనకు ఎలాగూ జీవిత ఖైదు పడటం ఖాయమని తెలిసిపోయింది. ఎలాగూ జీవిత ఖైదు పడటం ఖాయం కాబట్టి జైలుకు వెళ్లేలోపు తన కోరికను తీర్చుకోవాలని అనుకున్నాడు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం మెదక్‌లోని కూలీల అడ్డా వద్ద పని కోసం ఎదురుచూస్తున్న మెదక్ జిల్లా కొల్చారం మండలానికి చెందిన గిరిజన మహిళపై కన్నేశాడు. పని ఉందని మాయమాటలు చెప్పి ఆమెను బస్సులో ఏడుపాయల కమాన్ వద్దకు తీసుకొచ్చాడు. అక్కడ ఓ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి.. తన కోరిక తీర్చాలని బలవంతం చేశాడు. అందుకు ఆ మహిళ నిరాకరించడంతో ఆమెను ఓ చెట్టుకు కట్టేసి వివస్త్రను చేసి అత్యాచారం చేశాడు. అనంతరం కర్ర, రాయితో ఆమెను కొట్టాడు. మహిళ చనిపోయిందని భావించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. శనివారం ఉదయం అపస్మారక స్థితిలో పడి ఉన్న మహిళను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం బాధిత మహిళను ఆస్పత్రికి తరలించారు. కానీ ఆమె పరిస్థితి విషమించడంతో కన్నుమూసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ చుట్టుపక్కలఉన్న సీసీ టీవీ కెమెరా ఫుటేజీలను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో మెదక్ బస్టాండ్ సమీపంలోని ఓ వైన్‌షాప్ వద్ద పాత నేరస్థుడు ఫకీర్ నాయక్‌ను పోలీసులు గుర్తించారు. అనుమానంతో మంగళవారం అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరాన్ని ఒప్పుకున్నాడు. పాత కేసులో ఎలాగూ శిక్ష పడుతుందని తెలిశాకే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టానని ఫకీర్ ఒప్పుకున్నాడు.

## దుశ్శాసనులను మించిన మంత్రులు

**మహిళలను అవమానించడం సరికాదు**

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం**

**హైదరాబాద్, అక్టోబర్15** భర్తను కోల్పోయి బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామా, సీరియల్ అంటూ అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రుల తీరు దుశ్శాసనుడిని మించిపోయిందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎట్లయినా గెలవాలని మహిళలను అవమానించేలా ఘోరమైన సంస్కృతికి తెరలేపింది కాంగ్రెస్ అని ఆయన మండిపడ్డారు. ఇందిరా గాంధీ చనిపోతే చాలామంది కన్నీళ్లు పెట్టుకున్నారు మీ దృష్టిలో అది కూడా సీరియల్, డ్రామానేనా? అని ఆర్ఎస్పీ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ అన్న మాటలు చూస్తే.. ఇలాంటి మంత్రి కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా అని అనిపిస్తుంది. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామాలు చేయడం అందరికీ వచ్చు.. ఇది సినిమా కాదు సీరియల్ కాదు అనడం సరికాదు. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు చాలా మంది కన్నీళ్లు పెట్టారు.. అది కూడా డ్రామాలేనా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మాగంటి సునీత జామా మసీదు ఎదుట రోడ్డు మీద నిలబడి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచితే కేసు నమోదు చేశారు. ఆమె మసీదులోకి వెళ్లలేదు, రోడ్డు మీద నిలబడి ప్రచారం చేయడం ఏ రకంగా నేరం అవుతుంది. డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు చేయగానే వెంటనే మాగంటి సునీత మీద, ఆమె కూతురు చిన్న అమ్మాయి అక్షర మీద కేసు నమోదు చేశారు. అలానే ఇతరులు అని మెన్షన్ చేశారు.. ఎందుకంటే ఇంకెవరైనా బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో తిరిగితే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైళ్లలో వేయాలని చూస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే అది ఒక డ్రామా, సీరియల్ అని అన్న పొన్నం ప్రభాకర్‌కు మహిళా కమిషన్ ఛైర్మెన్ నేరెళ్ల శారద నోటీసులు ఇచ్చారా? కేటీఆర్ మహిళలు బస్సులో ప్రయాణిస్తుంటే చేయని కామెంట్‌కు ఆయనకు నోటీసులు ఇచ్చి మహిళా కమిషన్‌కు వచ్చేదాకా పట్టుబట్టారు కదా.. ఇప్పుడు పొన్నం ప్రభాకర్‌కు నోటీసులు ఇవ్వరా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## గూగుల్ సెంటర్ రాకపై హర్షం

**బైక్ ర్యాలీ నిర్వహించిన టిడిపి నేతలు**

**విశాఖపట్టణం, అక్టోబర్15** విశాఖ జిల్లాలోని ఆనందపురం మండలం తరులవాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ తెదేపా నాయకులు బుధవారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు ఆనందపురం కూడలి నుంచి తర్లివాడ గ్రామం వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ పాల్గొని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ ద్వారా సుమారు రూ. 55 వేల కోట్ల పెట్టుబడులు తర్లవాడలో పెట్టనున్నారని పేర్కొన్నారు. దీంతో భీమిలి నియోజకవర్గం దిశ దశ మారనున్నట్లు పేర్కొన్నారు. తరులవాడలో డేటా సెంటర్ ఏర్పాటు కోసం 200 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందుకోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ స్టేడియం ను నిర్మించావద్దు

- కబ్జాదారుల నుండి కళాశాల మైదానాన్ని కాపాడండి.
- అఖిలపక్ష విద్యార్థి సంఘ ( జేఏసీ) నాయకుల విజ్ఞప్తి




కరీంనగర్/ జమ్మికుంట/అక్టోబర్ 15/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలో గల ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అథ్లెటిక్స్ మినీ స్టేడియం నిర్మించాలని బుధవారం రోజున కలెక్టర్ ఆదేశాలు కళాశాల ప్రిన్సిపల్ కు జారీ చేశారని, తెలుసుకున్న జమ్మికుంట అఖిలపక్ష విద్యార్థి సంఘాల(జేఏసీ) నాయకులు వెంటనే కళాశాలకు వెళ్లి కళాశాల ప్రిన్సిపాల్ కి అథ్లెటిక్స్ స్టేడియం నిర్మించవద్దని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో విద్యార్థి సంఘం జేఏసీ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం 20 ఎకరాలకు గాను అది కాస్త 8 ఎకరాలకు మాత్రమే ఉందని, దానిపైన పలుమార్లు జమ్మికుంట స్థానిక అధికారులకు, కరీంనగర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన చేసినప్పటికీ ఎవరూ కూడా స్పందించలేదని అన్నారు. ఈ యొక్క అథ్లెటిక్స్ మినీ స్టేడియం మంజూరు అయితే కళాశాల మైదానం లో రోజు వాకింగ్ చేసుకునే పాదాచారులకు, పరిసర ప్రాంతంలో నివాసముండే విద్యార్థులకు, పిల్లలు ఆడుకోడానికి వీలు లేకుండా పోతుందని వారి స్వేచ్ఛకు భంగం కల్పించినట్లు అవుతుందని అన్నారు. జిల్లా అధికారులు కళాశాల మైదానాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశం ఉంటే ముందు కళాశాల మైదానాన్ని ఆక్రమించుకున్న కబ్జాదాల నుండి కబ్జాకు గురైన కళాశాల స్థలాన్ని కబ్జాదాల నుండి విడిపించి అథ్లెటిక్స్ మినీ స్టేడియాన్ని నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అమ్మ వెంకటేష్ యాదవ్, గట్టు సాయిరాం, ఎండి సజ్జద్, మాదారం రత్నాకర్, సుధీర్, రాజేష్, విష్ణు, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడుగా అవకాశం ఇవ్వండి గుండేటి ఐలయ్య యాదవ్



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 15(అక్షరం న్యూస్)
పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే విజయరమణారావు ఇన్చార్జి ఏఐసిసి తమిళనాడు మాజీ ఎంపీ డాక్టర్ జయకుమార్ కలిసి విన్నవించుకోవడం జరిగిందని గత కొన్ని ఏండ్లుగా జిల్లాలు అనేక కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని నాకు కనుక జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే తప్పకుండా పార్టీ అభివృద్ధికి పార్టీ యొక్క ఆదేశాలతో పని చేస్తానని అన్నారుపార్టీ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే ఠాగూర్ మక్కాన్సింగ్. మంత్రి శ్రీధర్ బాబు మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వీరి ఇరువురి ఆదేశాలతో పార్టీ బలోపేతానికి నా వంతు తప్పకుండా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఒక పునాది లెక్క పాతుకుపోయేలా కృషి చేస్తానని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ప్రతి గ్రామానికి మా యొక్క సేవలను విస్తరింప చేస్తామని పార్టీ విధివిధానాలకు లోబడి పని చేసుకుంటూ వెళ్తానని అన్నారు అదేవిధంగా తప్పకుండా నాకు జిల్లా అధ్యక్షుడిగా ఒకసారి అవకాశం ఇయ్యాలని గుండేటి ఐలయ్య కోరినట్టు తెలిపారు

## రైతులను మోసం చేస్తే వ్యాపారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం

- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 15/అక్షరం న్యూస్: రైతులను వ్యాపారులు ఎవరైనా మోసం చేస్తే వారి పైన శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి చైర్మన్ మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని నేరుగా మార్కెట్ కు మీరు పండించిన పంటను, (పత్తిని) తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. వ్యాపారులు ఎవరైనా మార్కెట్ లో నిర్ణయించిన ధర ప్రకారమే ఖరీదు చేయాలి,నేరుగా వారి వ్యాపార కేంద్రాలకు పత్తిని తరలించి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేసి రైతులను మోసం చేసినట్లు మార్కెట్ పాలకవర్గం, అధికారుల దృష్టికి వస్తే వారి లైసెన్స్ రద్దు చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆర్థిక మంత్రి ఇలాకలో ఆకలి పోరాటం

- గిరిజన కార్మికుల సమస్యలు పట్టని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి,యంఎల్ఎలు.
- ఉధృతం అవుతున్న హాస్టల్ డైలీ వేజ్ కార్మికుల సమ్మె.
- 72 గంటల ధర్నాతో దిగి రాకపోతే ప్రజాప్రతినిధులను ఊర్లోకి రానివ్వం..సిఐటియు
- గిరిజన కార్మికులకు పెరుగుతున్న ప్రజాసంఘాల మద్దతు.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 15/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ఇలాకాలోని గిరిజన కార్మికుల ఆకలి పోరాటం 34రోజులుగా కొనసాగుతుంది. ఎండనక వాననక ఆడ మగ తేడా లేకుండా రోడ్డుపైనే వంటావార్పు చేసి చలిలోనే నిద్రిస్తూ 72 గంటలుగా ధర్నా చేస్తున్న పక్కనే ఉన్న గిరిజన శాఖ సంక్షేమ మంత్రికి గిరిజన కార్మికుల ఆకలి కేకలు వినిపించడం లేదు. చదువుకోవాల్సిన చిన్నారి చేతులు పోయిల దగ్గర మగ్గిపోతున్న పాఠాలు చెప్పాల్సిన పంతులు వంట పాత్రను శు భ్రం చేస్తున్న ప్రభుత్వ పెద్దలు కరుణించడం లేదు కార్మికుల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ పెద్దలు 33 రోజులగా ఆశ్రమ హాస్టల్ డైలీ వెజ్ కార్మికుల పోరాటం వైపు తొంగి చూడకపోగా మాకేం పట్టినట్టు వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఆ కార్మికులు చేస్తున్న పోరాటం అంతకంతకు ఉధృతం అవుతుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పటివరకు ఏ రాష్ట్ర చరిత్ర చూసిన కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వాలు అవకాశం ఉంటే జీతాలు పెంచుతాయి లేకపోతే యధావిధిగా కొనసాగిస్తాయి అంతేగాని తెలంగాణ రాష్ట్రంలో మార్పు తెస్తామని ప్రగంబలు పలికి అధికారానికి ఎక్కిన కాంగ్రెస్ పాలకులు మాత్రం దీనికి విరుద్ధంగా దొంగ జీవోలను తీసుకువచ్చి అప్పటివరకు ఇస్తున్న జీతాలను తగ్గించి విద్యార్థులకు అన్నం వండి పెట్టే కార్మికులను పస్తులించే పరిస్థితికి తీసుకువస్తే జీతాలు పెంచక పోయినా పర్లేదు పర్వాలేదు పాత జీతాలు అయిన కొనసాగించండి మహాప్రభో అంటూ సమ్మె బాట పట్టిన కార్మికులు వర్షాన్ని చలిని సైతం లెక్కచేయకుండా 72 గంటల ధర్నా విజయవంతం చేశారు. బుధవారం 72 గంటల ధర్నాలో భాగంగా సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి సొంత జిల్లాలోని కార్మికులు ఆకలి పోరాటం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. పక్కనే ఉన్న ములుగు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు ఆదివాసి మహిళల ఆకలి బాధలు కనిపించకపోవడం అని అన్నారు. 34 రోజుల సమ్మెతో పాటు చరిత్రలో ఎన్నడు లేని విధంగా 72 గంటల మహాధర్నా సైతం కార్మికుల ఐక్యంగా విజయవంతం చేశారని ఈ ధర్నాతోనైనా ప్రభుత్వ పెద్దలు దిగి రాకపోతే కలిసివచ్చే అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. గిరిజన కార్మికులే కదా ఏం చేస్తారులే అని ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారి కండగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ప్రజాసంఘాల నాయకులు ఆ ప్రజాప్రతితులను ఊర్లో కూడా తిరగనీయకుండా అడ్డుకుంటామని ఏజే రమేష్ స్పష్టం చేశారు.

### కార్మిక పోరాటానికి పెరుగుతున్న ప్రజాసంఘాల మద్దతు.....!

సమ్మెకు 72 గంటల ధర్నాకు టీఎన్జీవో సంఘం భద్రాచలం శాఖ సంపూర్ణ మద్దతును ప్రకటించింది టీఎన్జీవో డివిజన్ అధ్యక్షులు డెక్క నరసింహారావు కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు ఐటీడీఏ వద్ద సమ్మెకు మద్దతు పలికారు వేతనాలు తగ్గించటం చట్ట వ్యతిరేకమని దేశ చరిత్రలో ఇటువంటి దుర్మార్గం ఎప్పుడు జరగలేదని పేర్కొన్నారు ఏ ప్రభుత్వమైనా జీతం పెంచుతుంది గాని తగ్గించడం ఏమిటని విమర్శించారు హాస్టల్ వర్కర్ల సమ్మెకు తాము అండగా ఉంటామని టీఎన్జీవో నేతల ప్రకటించారు 72 గంటల మహా ధర్నాను చేపట్టిన గిరిజన కార్మికులకు వివిధ ప్రజా సంఘాల మద్దతు అంతకంతకు పెరుగుతుంది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా పట్టణ నాయకులు గిరిజన కార్మికులకు సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఐదువ జిల్లా అధ్యక్షురాలు డి సీత లక్ష్మి మాట్లాడుతూ గిరిజన మహిళా కార్మికులు 33 రోజులుగా సమ్మె చేస్తున్న జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్పందించకపోవడం దుర్మార్గమని కార్మికులకు అండగా ఐద్వా నిలుస్తుందని తెలిపారు. అనంతరం భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సమ్మెకు పూర్తి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి ఎర్రం శెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ డైలీ వెజ్ కార్మికుల తో కలిసి భవన నిర్మాణ కార్మికుల సైతం ప్రత్యక్ష ఉద్యమంలోకి వస్తామని హామీ ఇచ్చారు. 33 రోజులగా కార్మికుల సమ్మెలో ఉంటే విద్యార్థుల చదువులపై ప్రభుత్వం పెద్దలకు పట్టింపు లేదా అని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు పోటీలు పడిప్రచారం చేసుకుంటున్నారే తప్ప గిరిజన కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ఏమాత్రం ముందుకు రావడం లేదని అన్నారు. ఇకనైనా ప్రభుత్వ పెద్దలు దిగి రాకపోతే ఇతర సంఘాల మద్దతుతో ప్రజాప్రతినిధుల ఇండ్లను సైతం సీఐటీయూ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు. సమ్మెకు ఎల్ఐసి ఏఓఐ మద్దతు ప్రకటించింది ఏవోయి జాతీయ కోశాధికారి ఆర్కే చారి బ్రాంచ్ కార్యదర్శి సోయం జోగారావు ఆధ్వర్యంలో నాయకత్వం మద్దతు ప్రకటించారు గవర్నమెంట్ హాస్పిటల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమ్మెకు మద్దతు ప్రకటించింది యూనియన్ కార్యదర్శి రమా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులంతా పోరాటానికి అండగా ప్రకటించారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ తరఫున శివప్రశాంత్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మద్దతు తెలియజేశారు ఎస్ఎఫ్ఐ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మూడు రోజులపాటు సమ్మెలోనే ఉంటూ కార్మికులకు అండగా నిలిచారు కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సిఐటియు నాయకులు నాగేశ్వరరావు హీరాలాల్ గిరి ఈశ్వర్ మంగి లాల్ జలంధర్ జయ కౌసల్య రామ కల మోహన్ అనంతరాములు నరసింహారావు వెంకటేశ్వర్లు పండ మంగమ్మ అజిత తదితరులతోపాటు వందలాది మంది హాస్టల్ వర్కర్లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గా అవకాశం కల్పించండి



కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి

కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 15/అక్షరం న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో నూతన జిల్లా కమిటీలను వేస్తున్న సందర్భంగా కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కు ఏఐసిసి పరిశీలకులుగా వచ్చిన నాయకులకు గూడేపు సారంగపాణి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జిల్లాలో, హుజురాబాద్ నియోజకవర్గం లో పార్టీ బలోపేతం కోసం అనేక ఉద్యమాలు చేశానని, ఎన్ఎస్ యుఐ అధ్యక్షులుగా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా 23 సంవత్సరాలు పని చేసి కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేశానని, నా జీవితం మొత్తం కాంగ్రెస్ పార్టీలోనే కాంగ్రెస్ పార్టీ తోనే అనే విధంగా మొదటి నుండి కాంగ్రెస్ జెండాను విడవకుండా పార్టీ బలోపేతం కోసం కష్టపడుతున్నానని అన్నార్రు. అధిష్ఠానం నాకు జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించి పార్టీకి మరింత సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహకారం అందించిన కాంగ్రెస్ నాయకులు



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 15/అక్షరం న్యూస్:
జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన పిట్టల రాజశేఖర్ అనే యువకుడు గత పదిరోజుల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గిరవేన.శ్రీనివాస్ యాదవ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యాన్ని, 2500 రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రావు, దొగ్గల భాస్కర్, లింగయ్య, చందు, గ్రామస్తులు కొప్పూరు వెంకన్న, బాలకృష్ణ, కుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూల ప్రతి ఒక్కరు బాధ్యత




ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 15(అక్షరం న్యూస్) ఓదెల గ్రామంలో మాదకద్రవ్యాల వినియోగ నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరు పాటు పడాలని ఈ మహమ్మారికి విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని, మరింత అవగాహన పెంచడం కోసం ఒక ప్రత్యేక ప్రచార వాహనాన్ని నిర్వహించడం జరిగింది. అన్నారు దానితోపాటుగా ఇద్దరు కళాకారులను మరియు పాటల రూపంలో స్లొగన్స్ తో పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొనడం

# విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 15 /అక్షరం న్యూస్ : పట్టణంలో రహదారి భద్రతను పెంపొందించే లక్ష్యంతో, స్థానిక ట్రాఫిక్ పోలీసులు మదర్ తెరిసా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు, వాటి ప్రాముఖ్యతపై విద్యార్థులకు పోలీసులు పలు కీలక సూచనలు చేశారు.రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ, తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో యువతలో, ముఖ్యంగా కళాశాల విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ట్రాఫిక్ ఎస్సై తిరుపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.ముఖ్యంగా, ద్విచక్ర వాహనాలు నడిపే విద్యార్థులు విధిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కు దూరంగా ఉండాలని హితవు పలికారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, దీనివల్ల కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు. అలాగే, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు.నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి, ప్రమాదాలను నివారించడానికి అమలు చేస్తున్న ట్రాఫిక్ ఆంక్షల గురించి విద్యార్థులకు వివరించారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిగ్నల్స్ ను అనుసరించడం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల సూచనలు తమకు ఎంతో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో రహదారి భద్రతా నియమాలను తప్పక పాటిస్తామని విద్యార్థులు పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో మార్పు తీసుకురావచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న.ఎస్సై తిరుపతిరావు. ఎస్ హెచ్ ఐ . వెంకటేశ్వరరావు. ఏ ఎస్సై. శంకర్. పిసి. చిన్న వెంకయ్య.

## క్రీడాకారుడికి 'అజీమ్' ప్రోత్సాహం

- రూ.10 వేలు విలువచేసే క్రికెట్ బ్యాట్ అందజేత



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 15 /అక్షరం న్యూస్: పట్టణంలోని తేజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన నక్క రుద్విక్ కు రూ.10 వేలు చేసే క్రికెట్ బ్యాట్ ను భద్రాచలం పట్టణ ప్రముఖులు,భద్రాచలం రోటరీ క్లబ్ కమింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె అజీమ్ అందజేశారు. భద్రాచలంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు...క్రికెట్ బ్యాట్ అందజేసిన అనంతరం ఎస్కే అజీమ్ మాట్లాడుతూ.... క్రికెట్ లో విశేషంగా రాణిస్తున్న నక్క రుద్విక్ ను ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో దేశవాళి క్రికెట్లో రుద్విక్కు రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఇటువంటి యువకులను ప్రోత్సహించడానికి స్థానికులు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో అకాడమిక్ నిర్వాహకులు తేజ క్రీడాకారుల పేరెంట్స్ పాల్గొనడం జరిగింది

## రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు

- ఎస్సై దీకొండ రమేష్



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్15(అక్షరం న్యూస్)

రహదారులపై వరి ధాన్యం ఆరబోస్తే విలువైన ప్రాణాలకు ప్రమాదం జరిగే ప్రమాదం ఉందని రైతులంతా గమనించాలని పోలీసు రూల్స్ అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఎస్సై డి కొండ రమేష్ తెలిపారు ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ మండలంలోని రైతులు రోడ్లపై వరి ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకోవడం వలన రాత్రి సమయాల్లో వాహనదారులు వాటిని గ్రహించలేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అందువల్ల విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని. రైతులెవరు రోడ్డుపై వరి ధాన్యాన్ని ఆరబోసి ప్రమాదాలకు కారణం కావద్దని తెలిపినారు.ఎవరైనా రోడ్డుపై ధాన్యం ఆరబోసిన కారణంగా ప్రమాదాలు జరిగితే ధాన్యము ఆరబోసిన యజమానిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం కోసం ప్రయాణికుల రాకపోకల కోసం ప్రభుత్వాలు వేసిన రోడ్లపై ధాన్యం ఆరబోసి ఇబ్బంది చేయడం తగదని రైతులు ఇతర ప్రాంతాల్లో ధాన్యం ఆరబోసుకొని సహకరించాలని ప్రమాదాలు జరగకుండా బాధ్యతయుతంగా నడవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రైతుల ముఖ్యంగా డబల్ రోడ్లపై ఒకవైపు ధాన్యం ఆరబెట్టుట కోసం పోస్తున్నారని దానితో ప్రమాదాలు జరిగి కేసుల పాలు కావడం జరుగుతుందని ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ ఉన్నతాధికారులు సైతం వీటిపై ప్రత్యేక దృష్టి సాధించారని రైతులు అవగాహన పెంచుకొని ధాన్యం రోడ్లపై ఆరబెట్ట రాదని సందర్భంగా ఆయన పేర్కొన్నరు.

## నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డిని సీఎం తో కలిసి పరామర్శించిన ఎంపీ డా. కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా / రఘునాథపల్లి / (అక్షరం న్యూస్) అక్టోబర్ 15:

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పరామర్శించారు. హన్మకొండలోని పీజీఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ దశదిన కర్మకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు గుండెపోటుతో వ్యక్తి మృతి



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 15 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కొమిర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ వార్డ్ సభ్యుడు గ్రామ మత్స్య సహకార సంఘం డైరెక్టర్ జక్కుల మల్లయ్య ముదిరాజ్ వయసు సుమారు 50 సంవత్సరాల పైసలకు గుండెపోటుతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి నిన్న మొన్నటి దాకా. కలివిడిగా తిరిగి అందరి తోటి తాను సర్పంచ్ గా పోటీ చేస్తానని చెప్పిన వ్యక్తి ఒక్కసారిగా చనిపోయిందని తెలవగానే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయని అదే విధంగా మత్స్య సహకార సంఘం సభ్యులు కుల బాంధవులు విషాదంలో పడ్డారు స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం గత రెండు రోజుల నుండి ఇంటిదగ్గర ఇంటి నిర్మాణ పనులు చేపిస్తూ కొంచెం అలసటగా కనిపిస్తున్నాడని బుధవారం కూడా రోజంతా పడుకునే ఉన్నాడని సుమారు సాయంత్రం 4.30 నుండి 5 గంటల సుమారు లో తన పొలం దగ్గరికి వెళ్లి పొలం నుండి తిరిగి వస్తున్న తరుణంలో దారిలో కొంచెం అవస్థగా ఉండడంతో తన మోటార్ సైకిల్ పక్కకు స్టాండ్ వేసి అక్కడే పడిపోయాడని దాన్ని చూసిన కొందరు కొంచెం నీరు ముఖంపై చల్లినా ఏమాత్రం చలనం లేకపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఉటా ఉట్టిన 108 కు ఫోన్ చేసి అంబులెన్స్ ద్వారా కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు డాక్టర్లు పరిశీలించి అతను గుండెపోటుతో మృతి చెందాడని తెలపడంతో ఒక్కసారిగా కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు జక్కుల మల్లయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుగుతున్నాయి తాను సర్పంచ్ గా పోటీ చేస్తానని పలువురికి చెప్పారని తనతో కూడా చెప్పారని. ఇంతలోనే చనిపోవడం బాధాకరమని పలువురు అనుకుంటున్నారు ప్రతిరోజు ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఆనందంగా గడిపే వ్యక్తి వికటజీవిగా పడటం చూసి పలువురు దుఃఖ సముద్రంలోకి పోయారు కుటుంబం సభ్యులు విలపిస్తున్న తీరు పలువురిని కన్నీరు పెట్టించింది

## మాదకద్రవ్యలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



కరీంనగర్/జమ్మికుంట/ అక్టోబర్ 15/అక్షరం న్యూస్:

నేటి సమాజంలో మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ప్రజలకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన మెప్మా ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ముగ్గులు వేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల చాలా మంది జీవితాలు నాశనమయ్యాయని ఆయన అన్నారు. ఈ చెడు ప్రభావాల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అంతం చేయాలని, మనం మాదకద్రవ్య రహిత పట్టణంగా జమ్మికుంటను సాధించాలన్నారు. మాదకద్రవ్య వ్యసనం బానిస, వ్యక్తి, కుటుంబం, సమాజంలోని పెద్ద వర్గంపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని, ఇది తీవ్రమైన ఆందోళన కలిగించే విషయంగా మారిందని ఆయన అన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని సాధించడానికి మనం ప్రతిజ్ఞ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.డి. ఎం.సి. మల్లీశ్వరి ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష, సి.ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## ఇసుక లారీల వల్ల ధ్వంసం అయిన రోడ్లు బాగు చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదు

- మళ్లీ రోడ్డు ఎక్కుతున్న ఇసుక లారీలు
- చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 15/ అక్షరం న్యూస్ : నియోజకవర్గం లో వేలాది ఇసుక లారీల వల్ల ప్రజా రవాణాకు ఆటంకం కలుగుతుందని, అధికారులకు ప్రజాప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యేకు పట్టింపు లేనట్టుగా కనపడుతుందని. ఎంపీలు ఎమ్మెల్యేలు కూడా ఏజెన్సీ ప్రాంతం పై చిన్నచూపు చూపుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ అన్నారు.దాదాపు 3 నెలలుగా రోడ్లు విధ్వంసం అయిపోయి, రోడ్ల పక్కన ఉన్న పంట పొలాలు నాశనం అయి ప్రజలు రైతాంగం నానా ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని స్థితిలో ప్రభుత్వం లేదని ఇసుక లారీల విధ్వంసానికి గురైన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి బాగు చేయాలని డిమాండ్ చేశారు..ఈ ప్రాంత సహజ సంపద ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్న ఈ ప్రాంత ప్రజలును అభివృద్ధిని రోడ్లు విధ్వంసం అవుతున్న పట్టించుకునే దాఖలాలు లేవని ఈ ప్రాంతంలో సంపద దోచుకుంటూ ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతుంటే జిల్లా మంత్రులు, అధికార యంత్రాంగం చోద్యం చూస్తూ ప్రజల్ని నయవంచనకు గురిచేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇసుక లారీల సమస్యపై రోడ్లు విధ్వంసమైన పట్టించుకోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో ఆందోళన నిర్వహిస్తామని రావులపల్లి,మానే తెలియజేశారు కోట్లాది రూపాయల ముడుపులు ఇసుక వ్యాపారం ద్వారా చేతులు మారుతున్నాయని ప్రజాప్రతిథులు ప్రజలను పట్టించుకోవడం మరిచిపోయి ముడుపుల కోసం ప్రజలు ఇబ్బంది పెడుతున్నారని అన్నారు

## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా అబ్దుల్ కలాం 94వ జయంతి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 15/ అక్షరం న్యూస్ : టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ డెక్క నరసింహారావు, గగ్గురి బాలకృష్ణ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలాం ఒక ప్రఖ్యాత భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త అని, అంతరిక్ష రంగంలో అతని సేవలు మరువలేనివని, అందుకే ఆయనను "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని కూడా పిలుస్తారు అని. ఆయన క్షిపణి మరియు అణు కార్యక్రమాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు, ముఖ్యంగా 1998 పోఖ్రాన్-%××% అణు పరీక్షల్లో ఆయనది కీలకపాత్ర, అందుకే భారత ప్రభుత్వం అతనికి పద్మ విభూషణ్ ఇచ్చి సత్కరించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రెజరర్ పడిన నరసింహారావు మాట్లాడుతూ ఒక సామాన్య మానవుడు అసాధారణ స్థాయికి ఏ రకంగా ఎదగవచ్చు అనేది కలాం జీవిత చరిత్రను చదువుకుంటూ అర్థమవుతుందని యావత్తు భారత యువత యువకులు అనుసరించదగ్గ వ్యక్తి అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గాంధీ అంజిబాబు ప్రమోద్ అనిల్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభించేలా ప్రణాళిక**

**ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-15 అక్షరం న్యూస్**

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో మద్దతు ధరకు కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఓపెన్ చేయాలని, ఒకేసారి ధాన్యం భారీగా రాకుండా క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు. మన కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసి 24 గంటల లోగా రైస్ మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి వేగవంతంగా జరిగేలా పటిష్ట వ్యవస్థను పౌరసరఫరాల సంస్థ సిద్ధం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత రాకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో హార్వెస్టర్లతో వ్యవసాయ విస్తరణ అధికారులు సమావేశం నిర్వహించి వరి కోతల సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. నవంబర్ చివరి వరకు పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల పైగా మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. నవంబర్ నెలలో ప్రతిరోజు మన పెద్దపల్లి జిల్లాలో 10 నుంచి 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు కురిసే సమయంలో టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**.... అదనపు కలెక్టర్ డి.వేణు**

**డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి**

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -15 అక్షరం న్యూస్**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బనావత్ వనజ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టల్స్ (ప్రభుత్వ, ప్రైవేట్) లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ఎక్కడ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి

**ఎమచ్చు ఐలయ్య అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, కేసముద్రయ**



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 15/అక్షరం న్యూస్ :-**

అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం ఐలయ్య ఇనుగుర్తి మండలం కల్వల గ్రామల లో పొలం బాట మరియు విధ్యుత్ ప్రమాదాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు,మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు.కల్వల గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు అందించారు.ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా ఏఈ కి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు.కేసముద్రం %ఊ%ఇనుగుర్తి సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు మరియు విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడి బరిలో “ఎడవల్లి కృష్ణ “

**అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం ను కలిసి అర్హత పత్రం అందజేత**

**ఏసంఘటన్ శ్రీజన్ అభియాన్ నియామక ప్రక్రియలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ అక్టోబర్ 15/అక్షరం న్యూస్**

డిసిసి అధ్యక్షుడు బరిలో పోటీ పోటీచేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఏడవల్లి క్రిష్ణ . ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం (ప్రస్తుతం ఏఐసీసీ సెక్రటరీ)మరియు పిసిసి ద్వారా నియమించబడిన అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, నాగేంద్ర రెడ్డి, డిసిసి అధ్యక్షులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ పొదేం వీరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ డిసిసి అధ్యక్షుడిగా బరిలో పోటీ చేయనున్న ఏడవల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశాననీ, అధికారంలో లేనప్పుడు అధికార బి.ఆర్.యస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన నా పై ఎన్ని కేసులు పెట్టిన బయటపడకుండా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించాననీ అన్నారు. ఏఐసీసీ,పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని నా భుజస్కందాలపై వేసుకొని ముందుకు తీసుకొని వెళ్ళాననీ, అనేకమైన ధర్నాలు, రాస్తా రోకోలు భారీగా నాయకులను, కార్యకర్తలతో కలిసి అనేక దీక్ష కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, బి.ఆర్.యస్ పార్టీ నాయకులకు నిద్ర లేకుండా వారి గుండెల్లో నిద్రపోయాననీ, వారు అనాడు నామీద దాదాపు పది కేసులు నమోదు చేయగా ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాననీ, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమము నిర్వహించి ఆనాటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నీ కలిసి సభ్యత్వ నగదు పది లక్షల రూపాయలు అందజేశాననీ, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర లో నియోజకవర్గం నుండి భారీగా జన సమీకరణ చేసి కార్యక్రమము విజయవంతం అవడంలో నావంతు కృషి చేశాననీ, హుజూర్ నగర్, మునుగోడు ఉప ఎన్నికలలో అబ్జర్వర్ గా వెల్లి నెల రోజులు అక్కడే ఉండి బి.ఆర్.యస్ పార్టీకి చెమటలు పట్టే విధంగా ప్రచారం నిర్వహించడం జరిగిందని, జిల్లా లో పార్లమెంట్ ఎన్నికల్లో అరవై అయిదు వేల ఓట్లు కేవలం కొత్తగూడెం నుండి వేయించడంలో కీలక పాత్ర పోషించాననీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ప్రతి ఒక్క మండలం , గ్రామీణ ప్రాంతాల్లో నాకు అంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్ననీ, ప్రతి ఒక్కరితో నాకు మంచి సంబంధాలు ఉన్నాయనీ, కావున అధిష్టానానికి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తించి నాకు డిసిసి అధ్యక్షుడు పదవి ఇవ్వాలని ఏడవల్లి కృష్ణ పేర్కొన్నారు.



# నేషనల్ ఛాంపియన్షిప్‌లో టెక్నికల్ అఫిషియల్‌గా ఎరవేన అజయ్



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 15 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ సీబీఎస్ఈ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎరవేన అజయ్‌కు మరో గౌరవం దక్కింది. హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో అక్టోబర్ 16 నుంచి 18 వరకు జరగనున్న 5వ ఇండియన్ ఓపెన్ అండర్%-%23 నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు అజయ్ టెక్నికల్ అఫిషియల్‌గా ఎంపికయ్యారు.ఈ విషయాన్ని పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కొమ్ము గట్టయ్య వెల్లడించారు. నేషనల్ స్థాయిలో అజయ్‌కు లభించిన ఈ అవకాశంపై ట్రినిటీ స్కూల్ ఛైర్పర్సన్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ సర్బరి ముఖర్జీ, వైస్ ప్రిన్సిపాల్ రాహుల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు హర్షం వ్యక్తం చేశారు.అథ్లెటిక్స్ రంగంలో తన కృషి, అంకితభావం వల్లే అజయ్ ఈ స్థాయికి చేరుకున్నారని వారు అభినందించారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -15(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం బంధానకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బంధనకల్‌లో భారత దేశపు మిసైల్ మాన్, మాజీ రాష్ట్రపతి డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి జయంతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. . ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారుగెలుపొందిన వారికీ బహుమతులు అందచేసారు ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ డా. అబ్దుల్ కలాం గారి జీవితం, ఆయన సేవలు, కృషి, మరియు భారత యువతకు ఆయన అందించిన ప్రేరణ గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.మాట్లాడుతూ.. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప మహనీయుడు అబ్దుల్ కలాం అని కొనియాడారు. రాష్ట్రపతిగా, శాస్త్రవేత్తగా కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్లపై రాజకీయం చేయొద్దు

**బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోకాలడ్డుతున్న మోడీ**

**చట్టసభలు, తెలంగాణ ప్రజలు ఆమోదిస్తే కేంద్రానికి అభ్యంతరమేంటి**

**అక్టోబర్ 18న జరిగే ‘బంద్’కు సంపూర్ణంగా బలపరుస్తున్నాం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**బిసిహెచ్ఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో నిరసన**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 15/అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలును కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మోకాలడ్డుతోందని, రిజర్వేషన్ల అంశంపై కేంద్రం రాజకీయాలు చేయడం సరైంది కాదని, ఇలాంటి చర్యలు బిసిల పట్ల కేంద్రానికున్న వ్యతిరేక వైఖరి బహిర్గతమవుతోందని ..సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ అనుబంధ బిసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం బిసిహెచ్ఎస్, సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండు సెంటర్లో నిరసన తెలిపారు. కేంద్రం తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ ఉభయ సభలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి గవర్నర్ కు ఆమోదానికి పంపారని, ఈ బిల్లును ఆమోదించి ఆర్డినెన్సు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం తొక్కి పట్టిందని ఆరోపించారు. చట్టసభలు, అన్నివర్గాల ప్రజలు కూడా విస్తృతంగా మద్దతు తెలిపారని, ఇంత స్పష్టమైన ప్రజాభిప్రాయాన్ని కేంద్రం పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. బీసీ వర్గాలకు న్యాయం చేయడంలో మోడీ ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. బీసీల అభ్యున్నతి దేశ ప్రగతికి కీలకమని ఆయన స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల అంశంపై రాజకీయ లాభనష్టాల కోసం ఆటలు ఆడకూడదని హెచ్చరించారు. రిజర్వేషన్ల బిల్లునుచట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, బీసీల హక్కుల కోసం సిపిఐ మరింత బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలను రాజకీయంగా విభజించే కుట్రలను తిప్పికొడతామని హెచ్చరించారు. బిసి జేఏసీ తలపెట్టిన అక్టోబర్ 18 రాష్ట్రవ్యాప్త బంద్‌ను సిపిఐ సంపూర్ణంగా బలపరుస్తుందని ప్రకటించారు. బందులో అన్ని ప్రజాసంఘాలు, కార్మిక, రైతు, విద్యార్థి సంఘాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, భూక్యా శ్రీనివాస్, గుత్తుల సత్యనారాయణ, నాయకులు చింతాల రాజు, గుత్తుల శ్రీనివాస్, రాంబాబు, యూసుఫ్, సత్యనారాయణాచారి, బోయిన విజయ్ కుమార్, ఏ లక్ష్మీనారాయణ, బత్తుల సురేష్, జహీర్, కుసపాటి శ్రీను, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు.



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 15 /అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా గా పేరుపొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల రెస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ "డాక్టర్ అబ్దుల్ కలాం జీవితమే ఓ ప్రేరణ సాధారణ కుటుంబంలో పుట్టి, కఠిన శ్రమతో దేశానికి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా సేవలు అందించారు. విద్యార్థులు ఆయనలా పెద్ద కలలు కనాలి, వాటిని నెరవేర్చే దిశగా కృషి చేయాలి. కలాం చెప్పిన ' కలలు కనండి వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయండి' అనే వాక్యాన్ని జీవితమంతా మంత్రంలా మార్చుకోవాలి" అని అన్నారు.ఈ కకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం :-ఎమ్మెల్యే

**నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్**



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 15/అక్షరం న్యూస్**
:-కేసముద్రం మండలంలోని వెంకటగిరి గ్రామంలో ఎన్ఆర్ఆజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సహాయం అందించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,ఎంపీడీవో క్రాంతి కుమారి, ఎమ్మార్వో వివేక్ ,జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,పంచాయతీరాజ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

**క్యూరింగ్ కోసం నీళ్లు కొడుతుండగా విషాదం**



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 15 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కునారం రోడ్ వద్ద బుధవారం విషాదకర ఘటన చోటు చేసుకుంది. నూతన ఇంటి నిర్మాణంలో నిమగ్నమై ఉన్న ఓ వ్యక్తి ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు.వివరాల్లోకి వెళ్తే... పట్టణానికి చెందిన వెలిచాల రమేష్ ఇటీవల తన కొత్త ఇంటి నిర్మాణ పనులు చేపట్టాడు. అయితే ఇంటి క్యూరింగ్ కోసం నీళ్లు కొడుతున్న సమయంలో విద్యుత్ వైరు తగలడంతో రమేష్ కరెంట్ షాక్‌కు గురయ్యాడు.దీంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గమనించి విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పెద్దపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రమేష్ మరణంతో స్థానికుల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి

## మల్యాలలో పశువులకు ఎఫ్ ఎండి టీకాలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 15 అక్షరం న్యూస్:**
మండలంలోని మల్యాల గ్రామంలో బుధవారం పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు ఎఫ్ ఎండి టీకా కార్యక్రమాన్ని నిర్వహించామని మండల పశు వైద్యాధికారి గండు సురేష్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషణ వల్ల రైతులు ఎంతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు పశువుల్లో సీజనల్ గా వచ్చే వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయక అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి గండు సురేష్, సిబ్బంది పాషా, వెల్తూరి అశోక్ మరియు గోపాల మిత్రలు పంజాల సురేష్ పాల్గొన్నారు

## పార్టీ కోసం పనిచేసిన వారికే డిసిసి పదవి

**ఏఐసీసీ, టిపీసీసీ అబ్జర్వర్స్ తో కలిసి హాజరైన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ అక్టోబర్ 15) అక్షరం న్యూస్**



డీసీసీ ఎంపిక పారదర్శకంగా ఉంటుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎంపిక దరఖాస్తుల స్వీకరణకు గురువారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షుల ఎన్నిక సందర్భంగా కొత్తగూడెం పట్టణ కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ఏఐసిసి అబ్జర్వర్ జాన్సన్ అబ్రహాం, డీసీసీ అధ్యక్షులు పొడెం వీరయ్య, ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, టీపీసీసీ అబ్సర్వర్స్ ఈడ్పుగంటి సుబ్బారావు, సాగరిక, సంజీవ్ ముదిరాజ్ కోఆర్డినేటర్ కె నాగేందర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్న ఆయన డీసీసీ ఎంపిక పారదర్శకంగా ఉంటుందని, పార్టీ కోసం పని చేసిన వారికి ఇదో మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బద్ధంగా డిసిసి ఎన్నిక..



**రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ కు పూర్వవైభవం ..**
**కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బలోపేతం చేయాలి..**
**తమిళనాడు మాజీ ఎంపీ డా. జయ కుమార్ మరియు పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు**
**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 15 అక్షరం న్యూస్**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో ఎ.ఐ.సి.సి పరిశీలకులు తమిళనాడు మాజీ ఎంపి డా. జయ కుమార్ తో కలిసి మీడియా సమావేశం పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు నిర్వహించారు.
ముందుగా పెద్దపల్లి ఆర్ %ఆ% బి గెస్ట్ హౌస్ లో ఎ.ఐ.సి.సి పరిశీలకులు డా. జయ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు సత్కరించారు.ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకులు, తమిళనాడు ఎంపీ డాక్టర్ జయ కుమార్ మాట్లాడుతూ...ఏఐసీసీ నిర్ణయం హర్షించదగ్గదని, రాబోయే భవిష్యత్తు కాలంలో సమస్తవంతమైన నాయకుని ఎన్నుకోగలుగుతామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కిందిస్థాయి నుంచి వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, పిసిసి కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ నాయకత్వంతో అమలవుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గం లతో పాటు ధర్మపురి నియోజకవర్గం ధర్మారం గ్రామంలో కూడా అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు వివరించారు. డిసిసి ఎన్నికకు ప్రతి కార్యకర్త స్వేచ్ఛగా పోటీ చేయవచ్చని, అయితే అభిప్రాయ సేకరణ అనంతరం అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఆయన వివరించారు. డిసిసి అధ్యక్షుని ఎంపిక దరఖాస్తు కోసం ఈ నెల 22 వరకు చేసుకోవచ్చని చెప్పారు.
ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం కేంద్రానికి పంపిన బీసీ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తేల్చకపోవడం సరి కాదన్నారు. అమలు కానీ 42% బిసి రిజర్వేషన్ అసెంబ్లీ తీర్మానం చేసిందని చెబుతున్న బిజెపి నాయకులు కేంద్రంలో నాయకత్వం వహిస్తున్న నరేంద్ర మోడీని నిలదీయాలన్నారు. అభిప్రాయ సేకరణతో పెద్దపల్లి జిల్లా డిసిసి ఏర్పాటు పారదర్శకంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ డి.సి.సి ఎంపిక ప్రజాస్వామ్య బద్దంగా ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ జాతీయ భారత్ జోడో యాత్రతో మార్పు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలని గ్రామీణ స్థాయి ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ నేషనల్ కో ఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాజేష్, టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ బసిత్, పార్టీ జనరల్ సెక్రటరీ కాశీపాక రాజేష్, మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, ఆరే సంతోష్, మార్కెట్ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, గండు సంజీవ్, మరియు మండల పార్టీ అధ్యక్షులు కాడర్ల శ్రీనివాస్, చిలుక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సామ రాజేశ్వర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, సదయ్య, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, వేగోలపు అబ్బయ్య గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్, మరియు మాజీ కౌన్సిలర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపిటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ విద్యానికేతన్ లో ఘనంగా అంబిషన్ డే వేడుకలు

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 15 అక్షరం న్యూస్**




డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని అంబిషన్ డే" కార్యక్రమం స్థానిక గాయత్రి విద్యానికేతన్ అమర్ నగర్ లో నిర్వహించడం జరిగింది గాయత్రి విద్యా నికేతన్ పాఠశాలలో భారత దేశ గర్వకారణమైన శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపిజె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థుల కోసం అంబిషన్ డే పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు కలాం ఎప్పుడూ చెప్పినట్లు కలలు కనండి వాటిని సాధించేందుకు ఆచరణలో కృషి చేయండి అనే సందేశం పిల్లల జీవితాల్లో నిలిచేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కలలు ఏమిటి తాము ఎలా ఎదగాలనుకుంటున్నారు ఆ లక్ష్యాలను సాధించడానికి ప్రస్తుతం ఏ విధంగా శ్రమిస్తున్నారు అనే విషయాలను తమ మాటల్లో నమ్మకంతో వ్యక్తపరచి అందరినీ ప్రేరేపించారు కార్యక్రమంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మన మాజీ రాష్ట్రపతి అయిన అబ్దుల్ కలాం గారి సేవలను కొనియాడారు వారు మన దేశ రక్షణ వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని, మన దేశం సాంకేతికంగా స్వతహాగా ఎదిగేటట్టుగా కూడా ఎన్నో గణనీయమైన మార్పులు చేపట్టారని, ఈరోజు ప్రపంచంలోనే మన దేశం గర్వించదగ్గ స్థానంలో నిలబడేందుకు అబ్దుల్ కలాం కృషి ఎంతో ఉందని కొనియాడారు కరస్పాండెంట్ శ్రీమతి రజని అబ్దుల్ కలాం జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని చిన్నప్పటినుండే పిల్లల్లో వారి యొక్క ధ్యేయం పట్ల మనం ఒక ఆలోచన చిగురింపజేసి అది సాధించేందుకు వారు కృషి చేసే విధంగా మన తోడ్పాటున అందించాలని అబ్దుల్ కలాం జీవితాన్ని ఆశయంగా తీసుకోవాలన్నారు. ఎదగాలనే సంకల్పం మనసులో ఉంటే ఎటువంటి పరిస్థితుల్లోనైనా మనం మన ఆశయాన్ని సాధించగలమని సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో పిల్లలు డాక్టర్ లాయర్ ఇంజనీర్ న్యాయాధికారి రైతు శాస్త్రవేత్త పోలీస్ అధికారి మరియు ఆర్మీ అధికారిగా పిల్లలు వారి యొక్క ఆశయాలను వెలిబుచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

**... రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**-48 నుంచి 72 గంటల వ్యవధిలో రైతుల ఖాతాలో ధాన్యం సోమ్ము, బోనస్ జమ**
**-8342 కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం**
**-లిప్రణాళికాబద్ధంగా వరి కోతలు జరిగేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి**
**-ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్.**
**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 15 అక్షరం న్యూస్**




స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి బుధవారం హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. రాబోయే వానాకాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు.గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాల సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగుల, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. గతంలో దురదృష్టవశాత్తు కొనుగోలు కేంద్రం వద్ద ఒక రైతు మరణించారని అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల ఆసక్తి దృష్ట్యా ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో అవసరమైతే మిల్లర్లకు కొంత మినహాయింపు ఇవ్వాలని మంత్రి సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు, బోనస్ 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. పావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాల్లో గన్ని బ్యాగుల, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని అన్నారు. లిలిసీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,లి గతంలో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన పంట కొనుగోలు కంటే అదనంగా, పంజాబ్ ,హర్యానా వంటి రాష్ట్రాలకు దీటుగా తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. దాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా జిల్లాల్లో ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. 2025 వానాకాలంలో మన దగ్గర 66 లక్షల 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని, కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాతో కోనుగోలు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల (40 లక్షల సన్న రకం, 40 లక్షల దొడ్డు రకం రకం) ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ వద్దని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని , సన్న రకం, దొడ్డు రకధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా-పసిఫిక్ వేదికపై తెలంగాణ కాంతి

**లైఫ్ సైన్సెస్ సదస్సులో మెరుస్తున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**మెల్‌బోర్న్‌లోని అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ప్రతిష్ఠ**



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 15 అక్షరం న్యూస్**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే లి“%ూబందీఅశీవష్ట్ర ×త్వతీఅ్ఖఅశీఖ్యిశ్రీ జశీఅటవతీవఅషెవ% 2025”లిలో కీలకోపన్యాసం చేయాలని ఆహ్వానం లభించింది.దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రిఈ నెల 21 నుండి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ నగరంలో జరగనున్న ఈ సదస్సులో పాల్గొని శ్రీధర్ బాబు కీలక ప్రసంగం చేయనున్నారు. దేశవ్యాప్తంగా ఈ గౌరవం లభించిన ఏకైక మంత్రిగా గుర్తింపు పొందారు.ఆహ్వానం అందజేసిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అధికారిక ఆహ్వానం అందజేశారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్ రంగం గత రెండేళ్లలో సాధించిన పురోగతి, పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం, భవిష్యత్ అవకాశాలపై మంత్రి ప్రసంగించనున్నారు.రాష్ట్రానికి కొత్త పెట్టుబడుల దిశగా మరో అడుగు.. ఈ సదస్సు ద్వారా లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణకు అంతర్జాతీయ పెట్టుబడులు, సహకారం లభించే అవకాశాలు విస్తరించనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ పర్యటన తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌పై మరింత ప్రతిష్ఠాత్మక స్థానంలో నిలబెడుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

# ఉషన్నపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 15 అక్షరం న్యూస్**



:ఉచిత వైద్య శిబిరం అంటే ఎటువంటి ఖర్చు లేకుండా సేవలు అందించే ఒక కార్యక్రమం ఈ శిబిరాలలో వివిధ రకాల వైద్య పరీక్షలు రోగ నిర్ధారణ మరియు మందుల పంపిణీ చేస్తారు.ముఖ్యంగా నిరుపేదలకు గ్రామీణ ప్రజలకు సేవలు అందించడం దీని ముఖ్య ఉద్దేశ్యం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్నపల్లి గ్రామంలో బుధవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లోకేష్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. అనంతరం డాక్టర్ లోకేష్ ప్రాణాంతక జ్వరాలపై అవగాహన కల్పించారు. రెండు మూడు రోజుల కంటే ఎక్కువగా ఉండే జ్వరాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. వైరల్ ఫీవర్ల కారణంగా శరీరంలోని ఇతర అవయవాలు కూడా దెబ్బతింటున్నాయని తెలిపారు. జ్వరానికి సొంత వైద్యం చేయకుండా రక్త పరీక్షలు చేయించుకొని వైద్యుడితో చికిత్స పొందాలని వెల్లడించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... ఉషన్న పల్లి గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్ తదితులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజకీయ భవితవ్యానికి నాంది బిసి బందు

**-ప్రతీబిసి ఉద్యమంలో భాగస్వామి కావాలి..-18న బందుకు బిసి జెఏసి నేతల పిలుపు..**

**పెద్దపల్లి, టౌన్ అక్టోబర్15 అక్షరం న్యూస్**




బహుజనుల శక్తిప్రదర్శనలో ప్రతీఒక్క బిసిబిడ్డ బాగస్వామి కాలని బిసి జేఏసి నాయకులు పిలుపునిచ్చారు. బుదవారం ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బిసి సంఘాల, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు. 18న రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు, వ్యాపారవాణిజ్య కేంద్రాలు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు బందులో పాల్గొంటాయని తెలిపారు. చరిత్రలో మొట్టమొదటిసారి బిసిలు బందుకు పిలుపునిచ్చారన్న వారు దేశమంతా తెలంగాణవైపు చూసేలా బిసిబందు ఉండబోతుందని స్పష్టం చేశారు. రాజకీయాల్లో బిసిలకు 42శాతం వాటా ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పారు. రాబోయే కాలంలో విద్యా, ఉపాధి అవకాశాల్లో సైతం వాటాకోసం ఉద్యమాలు చేయబోతున్నట్లు ప్రకటించారు. బిసి బందుకు అన్ని రాజకీయ పార్టీలు, కులసంఘాలు మద్దతునిస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ సైతం ఉద్యమంలో పాలుపంచుకోవాలని నేతలు కోరారు. బిసి ఓట్లతో అగ్రవర్ణాలు సాగిస్తున్న రాజకీయ చదరంగానికి ఈ బందుతో సమాదానం చెప్పాలని బిసిలకు పిలుపునిచ్చారు. బిసిలంతా స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘాల నేతలు తాడూరి శ్రీమాన్, నల్లవెళ్ళి శంకర్, బిజెపినేత కావేటి రాజగోపాల్, సిపిఐ నాయకులు తాండ్ర సదానందం, కల్లెపల్లి అశోక్, తోట రాజ్ కుమార్, గుండేటి అయిలయ్య, కందుల సదాశివ్, కలవేణి రవి, సూత్రం పరమేశ్వర్, బొడ్డుపల్లి రాంమూర్తి, కందుల అశోక్, సొన్నాయిటంకం శివ, పొలం సతీష్ యాదవ్, చర్లపల్లి సురేష్ గౌడ్, సురేష్, సింగారపు రవికుమార్, వెండల అంజి, నేరల్ల లక్ష్మయ్య, నవీన్, రమేష్, పడాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ను అందుబాటులోకి తీసుకురావాలీ

**ప్రజలకు మరింత చేరువుగా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ : కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 15/ అక్షరం న్యూస్**



విద్యార్థులకు ప్రజలకు అటు గ్రామస్తులకు మరింత సమాచారం క్షణాలు తెలుసుకోవాలంటే ప్రతి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు అందుబాటులోకి తీసుకురావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. బుధవారం కలెక్టరేట్లో ఇండియన్ టెలికం సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి భాస్కర రావు బృందం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిఎస్ఎన్ఎల్ నెట్వర్కు మరింతగా గ్రామాల్లోకి వెళ్లే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. మండలానికి పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని నెట్వర్క్ ను మరింతగా ప్రజల్లోకి వెళ్లే విధంగా కృషి చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలను మరింత చేరువయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ప్రధానంగా యువత ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల కోసం ఎక్కడికో వెళ్ళకుండా చేతిలో మొబైల్ ఫోన్ నెట్వర్క్ ఉంటే దేశంలో జరిగే ప్రతి విషయాన్ని కరెంట్ అఫైర్స్ ను తెలుసుకునే అవకాశం ఉంటుందని తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. పంచాయితీలలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ ను అందజేసి ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వెళ్లే విధంగా తగు ఏర్పాటు చేయాలన్నారు. తొలుత కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఎస్ డైరెక్టర్ ఎం అరవింద్, ఐ టి ఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ జి గణేష్ కుమార్, ఏటిఎం జి సుభాష్, ఎస్ డి ఈ సక్రు, ఎంఆర్డివి శివరాంజి పాల్గొన్నారు.

# రోడ్లపై ఏర్పడిన గుంతల విషయంలో రాజకీయాలు తగవు “

**గత పాలకుల అక్రమాలవల్లే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడుతోంది**

**రోడ్ల నిర్వహణ, పర్యవేక్షణపై నిర్లక్ష్యం వీడండి ...అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కూనంనేని -యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తిచేయండి**

**రోడ్ల మరమ్మత్తులు, నిర్మాణంపై దృష్టి సారించాం : ఎమ్మెల్యే కూనంనేని**

**ముర్రేడు వాగుబ్రిడ్జి రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 15/ అక్షరం న్యూస్**



పట్టణ, గ్రామీణ రహదారులు, అంతర్గత రోడ్ల నిర్వహణ, పర్యవేక్షణపై అధికారులు నిర్లక్ష్యం వీడాలని, ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులను ఇబ్బందులకు గురిచేసే నిర్లక్ష్యాన్ని సహించబోనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను హెచ్చరించారు. పట్టణంలోని ముర్రేడు బ్రిడ్జి రోడ్డులో జరుగుతున్న మరమ్మత్తు పనులను బుధవారం మున్సిపల్, ఆర్ అండ్ బి, పోలిసు శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గత పాలకుల హయాంలో రోడ్ల నిర్మాణంలో జరిగిన అవినీతి, అక్రమాలవల్లే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడుతోందని, నిర్మాణాల్లో నాణ్యత లోపించి అనతికాలంలోనే రోడ్లు ధ్వంసమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం జరుగుతున్న రోడ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్మించాలని, ఎలాంటి నాణ్యత లోపించినా అధికారుల్లో బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతల విషయంలో రాజకీయాలు తగవని, సమస్య ఉంటే బాధ్యతగల పౌరులుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం వరకు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి సింగరేణి ప్రధాన ఆస్పత్రి, అదేవిధంగా సింగరేణి మెయిన్ స్టోర్స్ వరకు మూడు రోడ్లను యుద్ధ ప్రాతిపదికనే పునర్నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్ల నిర్మాణంకోసం సంస్థ ద్వారా రూ.2.80కోట్లు మంజూరయ్యాయని, పనులను కొద్దిరోజుల్లోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు. రెండో దఫాగా బస్టాండు సెంటరు నుంచి త్రిమాత టెంపుల్ వరకు రోడ్డు పునర్నిర్మాణం, రోడ్డు వెడల్పు, బస్టాండు గేట్ సెంటర్లలో హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఆర్ అండ్ బి అధికారులు, నాయకులు లగడపాటి రమేష్, దేవరగట్ల రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ బీసీ జేఏసీ ఏర్పాటు కు తరలి రావాలి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/అక్టోబర్-15(అక్షరం న్యూస్)**




రిజర్వేషన్ల సాధన కోసం బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకుముస్తాబాద్ మండల ‘బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ (బీసీ జేఏసీ) ఏర్పటు కు రాజకీయాలకతీతంగా కుల సంఘాలు ప్రజా సంఘాలు అన్ని రాజకీయ పార్టీ బీసీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు ఈడుగురాల సురేష్ గౌడ్ కొండ యాదగిరి గౌడ్ లు పిలుపునిచ్చారురాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీల నోటికాడ ముద్దను పిడికెడు మంది కూడా లేని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ వ్యతిరేకులకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సెగ పెట్టడానికి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ లు అమలు కోసం మరో తెలంగాణ ఉద్యమం తరహా ఉద్యమ కార్యాచరణ కు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు అందుకే ప్రధాన బీసీ సంఘాలు, వ్యక్తులు, శక్తులను సమన్వయం చేసుకుని బీసీ జేఏసీగా ఏర్పటు చేయనునట్లు తెలిపారు.

# మాదక ద్రవ్య రహిత జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో పలు కార్యక్రమాలు**

**పోలీసులు చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములవ్వాలి**

**మత్తుకు బానిసలుగా మారిన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 15/అక్షరం న్యూస్**



జిల్లాలో మాదక ద్రవ్యాల సమూల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యతను నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపునిచ్చారు. చైతన్యం పేరుతో ఈ రోజు నుండి నవంబర్ 15వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి వంటి మత్తు పదార్ధాల నిర్మూలన కోసం వివిధ రకాల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు” చైతన్యం” పోస్టర్లను విడుదల చేశారు. ఈ నెల రోజుల పాటు జిల్లా పోలీసులు చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై తమ వంతు భాధ్యతగా సహకారం అందించాలని కోరారు. మత్తుకు బానిసలుగా మారిన యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వారిలో చైతన్యం నింపేందుకే ప్రత్యేకంగా ఈ కార్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలోని గంజాయి హాట్స్పాట్స్ లో నిత్యం తనిఖీలు చేపట్టడం, ఎవరైనా మత్తు పదార్ధాలను సేవిస్తూ పట్టుబడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు వంటి కార్యక్రమాలను ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నిషేదిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ, సేవిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే పోలీసు వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు.చైతన్యం పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైమ్ రికార్డ్

**148.03 లక్షల మెట్రిక్ టన్నులతో తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో చరిత్ర సృష్టించిందిగ**

**రైతులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరపండి.**

**ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్లతో మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 15/ అక్షరం న్యూస్**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ వానాకాలంలో తెలంగాణ రాష్ట్రం ధాన్యం దిగుబడిలో చరిత్రాత్మక రికార్డు సృష్టించిందని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే అత్యధికంగా 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి నమోదైందని, ఇది రైతుల కష్టానికి నిదర్శనమని అన్నారు. అధిక దిగుబడి దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, ధాన్యం కొనుగోళ్లు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, రవాణా వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులు ఎక్కడా నిరీక్షించాల్సిన పరిస్థితి లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు వివరాలను వెంటనే నమోదు చేసి, 48 గంటల లోపు రైతులకు చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు. అలాగే ధాన్యం తరలింపు, నిల్వ మరియు మిల్లర్లతో సమన్వయం విషయంలో జిల్లా స్థాయిలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అవసరమైతే మౌలిక సదుపాయాల కల్పన కోసం అదనపు ఖర్చులకు వెనుకాడరాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు కూడా సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన యాసంగి సీజన్‌లో కలెక్టర్ల సమన్వయంతో సత్ఫలితాలు సాధించామన్నారు. ఈ వానాకాలంలో అధిక దిగుబడి దృష్ట్యా అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. “ఎటువంటి సమస్యలు వచ్చినా తక్షణమే నన్ను లేదా పౌర సరఫరాల కమిషనర్‌ను సంప్రదించండి. మేము 24 గంటలు అందుబాటులో ఉంటాం” అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు



2,38,177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ వానాకాలం ధాన్యం కొనుగోళ్లను పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 193 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, సుమారు 2,38,177 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరగవచ్చని అంచనా వేశామని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాల వద్ద తాగునీరు, విశ్రాంతి గదులు, తూకం యంత్రాలు, తడిపరీక్ష పరికరాలు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించేందుకు రవాణా వసతులు, నిల్వ గోదాములు, మిల్లర్లతో సమన్వయం చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోపే చెల్లింపులు జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ వానాకాలం కొనుగోళ్లు రైతులకు సౌకర్యవంతంగా, పారదర్శకంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారిని రుక్మిణి మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి పెడితే.. వారం రోజులు తాగే చారు మీకు తెలుసా..

ఈ విధంగా టమాట రసం తయారు చేసుకొంటే.. దాదాపు వారం రోజుల వరకు అవి



పాడవవు. ఫ్రిజ్‌లో పెట్టకున్నా.. ఎప్పుడు కావాలంటే.. అప్పుడు వేడి చేసుకొని ఈ చారును అన్నంలో కలుపు కోవచ్చు. చాలా మందికి చారు అన్నం అంటే అమితంగా ఇష్ట పడతారు. చారులో రకాలుంటాయి. కానీ టమాట చారు ఇలా పెట్టారంటే.. వారం రోజులు పాడవకుండా ఉంటాయి. అది ఎలాగంటే.. ముందుగా గిన్నె తీసుకొని.. అందులో నాలుగు టమాటాలు వేయండి. కొద్దిగా కల్లు ఉప్పు లేదా సాల్ట్ వేయండి.

అలాగే కొద్దిగా చింతపండు వేయండి ఈ మిశ్రమాన్ని గిన్నెలో వేసి ఉంచి.. పప్పు గుత్తెతో బాగా మెదపాలి. ఆ తర్వాత గిన్నెలో ఎంత కావాలో అన్ని నీళ్లు పోయాలి.

కొద్దిగా బెల్లం ముక్క లేదా స్పూన్ పంచదార వేయాలి.

అనంతరం ఈ గిన్నెను పక్కన పెట్టండి.

ముందుగా వెల్లుల్లి పాయలు గుప్పెడు తీసుకోండి.. వాటిని రోటిలో వేసి చితక్కొట్టేయండి.

కరివేపాకు నాలుగు రెమ్మలు తీసుకోండి.. దూసి పక్కన పెట్టుకొండి.

పొయ్యి మీద బాండి పెట్టి.. సన్న సెగ మీద ఉంచాలి. వేడి సెగ తగిలిన తర్వాత.. ఒక స్పూన్ నెయ్యి వేసి.. ఆ వెంటనే అందులో కొద్దిగా నూనె వేయాలి. ఇది కాగిన తర్వాత..

చితక్కొట్టి పక్కన పెట్టిన వెల్లుల్లి రెబ్బలు వేయాలి. ఇవి బాగా వేగాలి.. అంటే ఎర్రగా వేగాల్సి ఉంది. ఆ తర్వాత అందులో కొద్దిగా ఆవాలు, జీలకర్ర, మెంతులు వేయాలి. అవి వేగిన తర్వాత రెండు ఎండు మిరప కాయలు గిల్లి వాటిని ఆ తాళింపులో వేయాలి. అలాగే దూసి ఉంచిన కరివేపాకు రెమ్మలు సైతం ఈ తాళింపులో వేయాల్సి ఉంది.

ఈ మొత్తం మిశ్రమాన్ని గరిటతో తిప్పాలి. ఈ సందర్భంగా ఈ తాళింపు.. మంచి సువాసన వస్తుంది.

అనంతరం ఈ మొత్తాన్ని చారు కలిపిన గిన్నెలో వేసి.. పొయ్యి మీద ఉంచాలి. దాదాపు అర గంట నుంచి 40 నిమిషాల పాటు సన్న సెగ మీద ఈ చారు గిన్నెను మరగించాలి. ఆ తర్వాత ఈ చారు గిన్నెను పొయ్యి మీద నుంచి దించివేయాలి. పొయ్యి మీద నుంచి చారు గిన్నెను దించే కొద్ది నిమిషాల ముందు సన్నగా తరిగిన కొద్దిగా కొత్తిమీర వేస్తే.. చారు చాలా టేస్ట్‌గా ఉండమే కాదు.. మంచి వాసనతో గుమగుమలాడతాయి. చారులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతారు. ఆవాలు, మెంతులు, జీలకర్ర, వెల్లుల్లి, కరివేపాకులో ఔషధ గుణాలు పుష్కలమన్న సంగతి అందరికి తెలిసిందే. ఇవి శరీరంలోని దోషాలను తొలగిస్తాయని పెద్దలు సైతం పేర్కొంటారు.

## లేబీ పేరులో ట్విస్ట్.. అసలు విషయం తెలిస్తే షాకవుతారు..



మనలో జిలేజీ అంటే ఇష్టం లేని వారుండరు. అయితే... దీనికి మరోపేరు ఉందని చాలామందికి తెలియదు. దీనికి శతాబ్దాల క్రితమే మరో పేరుతో పిలిచేవారు. అసలు దాని పేరు ఏంటో.. ఆ పేరు పోయి జిలేజీగా ఎలా మారిపోయిందో.. ఇట్లాంటి వివరాలన్నీ ఈ కథనంలో తెలుపుకుందాం పదండి మరి...

జిలేబీ పేరులో ట్విస్ట్.. అసలు విషయం తెలిస్తే షాకవుతారు.. కితాబ్ అల్ – తబిఖ్ (10వ శతాబ్ది), నియామత్ – నామా (13వ శతాబ్ది) వంటి గ్రంథాల్లో 'జలాబియా' అనే మిఠాయి ప్రస్తావన ఉంది. ఈ వంటకాన్ని గోధుమ పిండి, కోడిగుడ్లు, పాలు కలిపిన పిండో పునుగులు వేగించి పంచదార పాకంలో ముంచి తయారు చేసేవారు. ఈ జలాబియా మనదేశానికి వచ్చేసరికే దక్షిణాదిలో ఇమ్మర్తి అనే వంటకం ఉంది! ఇమ్మర్తిని రెండు రకాలుగా చేసేవారు. దూదిలా రుబ్బిన మినప్పిండిని జంతికల మాదిరిగా వత్తి నూనెలో వేగించి, పాకంలో ముంచిన ఇమ్మర్తులు ఒకరకం కాగా, గోధుమపిండి, పెరుగు, నెయ్యి కలిపి జంతికలు వండి పాకంలో ముంచిన ఇమ్మర్తులు మరోరకం. ఆయుర్వేద గ్రంథాలు ఈ ఇమ్మర్తిని కుండలిని అని పేర్కొన్నాయి. జలాబియా ప్రాచుర్యంలోకి రావటంతో గోధుమపిండితో చేసిన ఇమ్మర్తిని 'జలేబీ' అని భారతీయులు పిల్చుకున్నారు. నిజానికి పర్షియన్ల జలాబియాకీ, భారతీయ జలేబీకీ తయారీలో గానీ, రంగు, రుచి, వాసన, ఆకారంలో గానీ అసలు పోలికే లేదు. అయినా, ఆహార చరిత్రకారులు జలేబీ పర్షియన్ల నుండే వచ్చిందని రాశారు. పేరు మాత్రమే స్వీకరించారు గానీ వంటకం మూలాలు పూర్తిగా భారతీయమైనవే! ఈ జలేబీ తెలుగువాళ్ల నోట జిలేబీగా మారింది. మహమ్మదీయుల పాలనలో మన భక్ష్యాలకు ప్రభువుల పేర్లు పెట్టడం పరిపాటిగా ఉండేది. మినప్పిండితో చేసిన ఇమ్మర్తిని తెలుగువాళ్లు జహంగీరు పేరుతో 'జాంగరీ' అన్నారు. ఉత్తరాదివాళ్లు జాంగరీని 'ఉరద్ కీ జలేబీ' అనే పిలుస్తారు నేటికీ! అక్బర్ పాదుషా పేరుతో ఏర్పడిన 'బాదుషా' కూడా అలాంటిదే! 1856 – 62లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ చార్లెస్ కానింగ్ భార్య పేరుతో బెంగాలీలు ఒక స్వీటుకి 'లేడీకెనీ' అనే పేరు పెట్టారు. అందువల్ల, ఇమ్మర్తి / కుండలిని వంటకాన్ని 'జలేబీ'గా పిలవడంలో ఆశ్చర్యం లేదు. జిలేబీ పిండిని తయారు చేసేటప్పుడు గోధుమపిండిలో సగం పుల్లపెరుగు, పెరుగులో సగం నెయ్యి కలిపి బాగా నానబెడతారు. పెరుగులోని మంచి బ్యాక్టీరియా వలన ఇది ప్రోబయాటిక్‌గా మారుతుంది. అయితే, వేడి నూనెలో వేయించేసరికి ఈ బ్యాక్టీరియా నశించినా, పెరుగువల్ల వచ్చే క్యాల్షియంలాంటి పోషకాలు మాత్రం జిలేబీలో మిగిలిపోతాయి. జిలేబీని పెరుగుతో తింటే కోల్పోయిన ప్రోబయాటిక్ గుణాలు సంపూర్ణంగా అందు తాయి. అమీబియాసిస్, అతిసారం, కలరా, అసిడిటీ వంటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగిస్తుంది. జిలేబీని ఉత్తరాది ప్రజలు ఉదయాన్నే పెరుగుతో తినడం శాస్త్రీయమే! జిలేబీని నూనెలో వేగించేటప్పుడు పెరుగులోని అమైనో యాసిడ్లు, గోధుమ పిండిలోని చక్కెర పదార్థాలు పరస్పరం రసాయన చర్య (మైలార్డ్ రియాక్షన్)కు లోనై జిలేబీ కాషాయ రంగులోకి మారుతుంది, కర కరగా అవుతాయి. వేడి పాకంలో ముంచిన తరువాత కూడా ఈ రియాక్షన్ కొనసాగుతుంది. అందుకే, జిలేబీని తగినంత రంగు రాగానే తీసేయాలి. మరీ నల్లగా మాడితే ఎక్రిలమైడ్ అనే హానికర రసాయనం ఉత్పత్తి అవుతుంది. ఉత్తరాదిలో నల్లగా మాడిన జిలేబీని 'కాలా జిలేబీ' అంటారు. ఇది హానికరమైన వంటకమే! ఆయుర్వేద గ్రంథాల్లో జిలేబీ గురించి ఇలా ఉంది.

## ఈ సూప్‌తో మీ శరీరంలో కొన్ని భాగాలకు ఊహించని శక్తి పక్కా

వంకాయ సూప్ తాగడం వల్ల అనేక లాభాలున్నాయి. వీటిలో ఫైబర్ ఉంటుంది. ఇవి తాగడం వల్ల వ్యాధి నిరోధకత పెరుగుతోంది. ఫైబర్ కూడా ఉంటుంది. ఈ సూప్‌ను ఇంటి వద్దే తయారు చేసుకోవచ్చు. సూప్‌ల్లో చాలా రకాలుంటాయి. వాటిలో ఒకటి వంకాయ సూప్. ఇది తయారు చేసుకొంటే సాధారణంగా ఉంటుంది. కానీ ఈ సూప్ తయారు చేసే క్రమంలో కొన్ని కూరగాయాలను కలిపితే.. అది మరింత రుచికరంగా ఉంటుంది.

కావాల్సిన పదార్థాలు..

వంకాయలు (మీడియం సైజ్): 2

టొమాటోలు (ముక్కలుగా కట్ చేసినవి): 2

ఉల్లిపాయ (సన్నగా తరిగినవి): 1

వెల్లుల్లి (తరిగినవి): 3 నుంచి 4 రెబ్బలు

క్యారెట్ (చిన్న ముక్కలుగా తరగాలి): 1

ఉప్పు: రుచికి సరిపడా వేసుకోవాల్సి ఉంటుంది

మిరియాల పొడి: 1/2 టీ స్పూన్

జీలకర్ర పొడి (రుచి కోసం) : 1/4 టీ స్పఊన్

ఆలివ్ ఆయిల్ లేదా వెన్న పూస: 1 టేబుల్ స్పూన్

కొబ్బరి పాలు : 2 టేబుల్ స్పూన్లు

నీరు లేదా వెజిటబుల్ స్టాక్: 3 నుంచి 4 కప్పులు

కొత్తిమీర: కొద్దిగా.. అంతా పూర్తయిన తర్వాత కొద్దిగా వేయాలి

సూప్ ఇలా తయారు..

వంకాయలను సిద్ధం చేయండి. వాటిని శుభ్రంగా కడగాలి. తర్వాత సన్నగా కట్ చేసి.. ఓవెన్‌లో 200 డిగ్రీ సెంటిగ్రేట్ వద్ద 20 నుంచి 25 నిమిషాలు గ్రిల్ చేయాలి. లేదా గ్యాస్ మీద కాల్చాలి. ఇలా చేయడం వల్ల వంకాయలకు స్మోకీ రుచి వస్తుంది. అంతేకాదు. ఇది సూప్‌కు ప్రత్యేక రుచిని ఇస్తుంది. కాల్చిన తర్వాత చర్మాన్ని తీసేసి.. గుజ్జును ఒక గిన్నెలో ఉంచాలి.



కూరగాయలను వేయించాలి..ఒక పాన్‌లో ఆలివ్ ఆయిల్ లేదా వెన్న వేసి..వెల్లుల్లి, ఉల్లిపాయలను లేత గోధుమ రంగు వచ్చే వరకు వేయించాలి. ఇది సూప్ రుచికి మరింత దోహదం చేస్తోంది. ఇక టొమాటోలు, క్యారెట్‌లు వేసి 5 నిమిషాలు ఆవిరిపై ఉంచండి.

సూప్ ఉడకబెట్టాలి:కాల్చిన వంకాయ గుజ్జును పాన్‌లో వేసి.. 3 నుంచి 4 కప్పుల నీరు లేదా వెజిటబుల్ స్టాక్ జోడించండి. ఉప్పు, మిరాయల పొడితోపాటు జీలకర్ర పొడి వేసి.. మీడియం మంట సెగపై 15 నుంచి 20 నిమిషాలు ఉడకనివ్వాలి. కూరగాయలు మెత్తబడిన తర్వాత గ్యాస్ మంటను ఆపండి.

మెత్తగా చేయాలి:ఈ మొత్తం మిశ్రమాన్ని చల్లారిన తర్వాత.. గ్రైండర్‌లో వేసి మెత్తగా చేయాలి. రుచి కోసం 2 టేబుల్ స్పూన్లు తాజాగా కొబ్బరి పాలు వాటిలో వేయండి. ఇది మంచి రుచిని ఇస్తుంది.

అనంతరం వడ్డించుకోవడమే..వేడిగా ఉన్న సూప్‌ను గిన్నెలో పోసి.. కొత్తిమీర వేసుకోవాలి. గార్లిక్ బ్రెడ్ లేదా క్రౌటన్స్‌తో సర్వ్ చేస్తే మరింత రుచిగా ఉంటుంది.

రుచి కోసం ఈ టిప్స్ ఫాలో క్షావాలి..

## వేసవిలో ఫుడ్ పాయిజనింగ్ ఎందుకు జరుగుతుంది.. కారణం ఏమిటో తెలుసా..

వేసవి కాలంలో తరచుగా ప్రజలు ఫుడ్ పాయిజనింగ్‌కు గురవుతారు. అయితే, ఇలా ఎందుకు జరుగుతుంది? వేసవి కాలంలో ఫుడ్ పాయిజనింగ్ కేసులు ఎందుకు పెరుగుతాయి? దానిని నివారించడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఫుడ్ పాయిజనింగ్ సమస్య చాలా సాధారణం. అయితే, వేసవి కాలంలో కొన్నిసార్లు ఫుడ్ పాయిజనింగ్ తీవ్రమైన సమస్యగా మారుతుంది. ఆసుపత్రిలో చేరాల్సిన పరిస్థితి వస్తుంది. నిజానికి, వేసవి కాలంలో ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ ఆహారం, నీటిలో హానికరమైన బ్యాక్టీరియా, సూక్ష్మక్రిములు ఏర్పడతాయి. అలాంటి ఫుడ్‌ను మనం తీసుకోవడం వల్ల వేసవిలో ఫుడ్ పాయిజనింగ్ కేసులు ఎక్కువ అవుతాయి. ఫుడ్ పాయిజనింగ్ జరిగినప్పుడు ప్రజలు తరచుగా కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి అవాంతర సమస్యలను ఎదుర్కొంటారు. ఈ లక్షణాలు సాధారణంగా కలుషితమైన ఆహారాన్ని తినడం వల్ల జరుగుతుంది. ఇది ఏ వయసు వారినైన ప్రభావితం చేసే సమస్య. దీని తీవ్రత కూడా ఆ వ్యక్తి రోగనిరోధక శక్తిపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది.వేసవిలో ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా, ఆహారంలో ఉండే బ్యాక్టీరియా చాలా వేగంగా పెరుగుతుంది. చల్లని ఉష్ణోగ్రతలలో క్రియారహితంగా ఉండే బాక్టీరియా వేడికి గురైనప్పుడు చురుకుగా మారుతుంది. వాటి సంఖ్య వేగంగా పెరుగుతుంది. దీనివల్ల ఆహారం త్వరగా చెడిపోతుంది. అందుకే వేసవిలో కొద్దిసేపు బయట ఉంచిన తాజా ఆహారం కూడా త్వరగా కలుషితమై ఫుడ్ పాయిజనింగ్‌కు దారితీస్తుంది. చాలా సార్లు తాజా ఆహారం తిన్న తర్వాత కూడా ఫుడ్ పాయిజనింగ్ జరుగుతుంది. దీనికి అతి పెద్ద కారణం ఏమిటంటే, వేసవిలో కడుపులో బ్యాక్టీరియా పెరగడానికి అనుకూలమైన పరిస్థితులు ఉంటాయి. అందుకే వేసవి రోజుల్లో సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలని, అతిగా తినకుండా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తారు.

ఆహార విషం లక్షణాలు.. ఆహారం తిన్న కొన్ని గంటల తర్వాత ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు కనిపిస్తాయి. అత్యంత సాధారణ లక్షణాలు వికారం, వాంతులు, విరోచనాలు. దీనితో పాటు తీవ్రమైన కడుపు నొప్పి, తిమ్మిరి, తేలికపాటి జ్వరం, బలహీనత, తలనొప్పి కూడా వస్తుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..నిపుణుల అభిప్రాయం ప్రకారం, వేసవి రోజుల్లో తాజా ఆహారాన్ని తినండి.

మిగిలిపోయిన ఆహారాన్ని సరైన ఉష్ణోగ్రత వద్ద రిఫ్రిజిరేటర్‌లో ఉంచండి

ఏ ఆహారాన్ని తెరిచి ఉంచవద్దు.. ఏదైనా ఆహారం కొంచెం చెడిపోయిన వాసన వస్తుందని మీకు అనిపించినా దానిని తినవద్దు

ఎల్లప్పుడూ తేలికైన ఆహారం తినండి.. అతిగా తినడం మానుకోండి

రోజంతా కనీసం 2.5 – 3 లీటర్ల నీరు తాగాలి.. ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని చాలా తక్కువ పరిమాణంలో తీసుకోండి

సమతుల్య ఆహారం తీసుకోండి.



## కాకరకాయను వీటితో కలిపి తింటే విషపూరితంగా మారుతుంది..



కాకరకాయతో తినకూడని ఆహారాలు: కాకరకాయలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కానీ, ఇది చేదుగా ఉండటం వల్ల కేవలం తక్కువ మంది మాత్రమే వీటిని తీనడానికి ఇష్టపడతారు. కాకరకాయను రోజూ తింటే అనేక వ్యాధులు దూరం అవుతాయి. మధుమేహ రోగులకు కాకరకాయ ఒక దివ్యౌషధం లాంటిది. దీన్ని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ స్థాయి నియంత్రణలో ఉంటుంది. కాకరకాయ తినడం వల్ల మలబద్ధకం, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలు కూడా రావు. కానీ, కొన్నిసార్లు కాకరకాయతో కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల కూడా మన ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పెరుగు.. కాకరకాయ తిన్న తర్వాత పొరపాటున కూడా పెరుగు, మజ్జిగ తీసుకోకూడదు. ఎందుకంటే పెరుగు, మజ్జిగలో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది కాకరకాయ పోషకాలతో కలిపితే చర్మంపై దద్దుర్లు, దురదకు కారణమవుతుంది.పాలు.. కాకరకాయ, పాలు ఎప్పుడూ కలిపి తినకూడదు. కాకరకాయలో ఉండే సమ్మేళనాలు పాలలో ఉండే ప్రోటీన్లతో చర్య జరపగలవు. రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల మలబద్ధకం, నొప్పి, కడుపులో మంట వంటి సమస్యలు వస్తాయి.మామిడి..మామిడికాయను ఎప్పుడూ కాకరకాయతో కలిపి తినకూడదు. ఇది మన ఆరోగ్యానికి చాలా హానికరం అని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల వాంతులు, కడుపులో చికాకు, గ్యాస్ సమస్యలు కూడా వస్తాయి.లేడీఫింగర్...కాకరకాయ, లేడీఫింగర్ రెండూ జీర్ణం కావడానికి సమయం పడుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు ఈ రెండు వస్తువులను కలిపి తింటే అది మీ కడుపుని ఇబ్బంది పెడుతుంది. దీని కారణంగా మీరు మలబద్ధకం, కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలను ఎదుర్కోవచ్చు.

## ఆస్తమాకు కారణాలు ఏమిటి.. ఈ లక్షణాలను తేలికగా తీసుకోకండి..

ఉబ్బసం ఒక తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధి. దాని గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే 6వ తేదిన అంటే ఈ రోజు ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని జరుపుకుంటారు. అయితే, అసలు ఆస్తమాకు కారణాలు ఏమిటి? వీటి లక్షణాలు ఎలా ఉంటాయి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఉబ్బసం అనేది వాయుమార్గాల వాపు. సంకుచితం వల్ల కలిగే దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి. ఈ వ్యాధి కారణంగా శ్వాస తీసుకోవడం కష్టమవుతుంది. ఈ వ్యాధి గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే నెల మొదటి మంగళవారం ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఈ దినోత్సవాన్ని మే 6న జరుపుకుంటున్నారు. అయితే, అసలు ఆస్తమా కారణాలు ఏమిటి? ఈ వ్యాధి లక్షణాలు ఏంటి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఆస్తమాకు కారణాలు ఏమిటి?

1) అలెర్జీలు

కొంతమందికి ఇతరులకన్నా అలెర్జీలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దుమ్ము కణాలు, పెంపుడు జంతువుల వెంట్రుకలు, బూజు వంటి అలెర్జీ కారకాలు ఆస్తమాను ప్రేరేపిస్తాయి.

2) కుటుంబం నుండి

మీ తల్లిదండ్రుల్లో ఒకరికి ఆస్తమా ఉంటే మూడు నుండి ఆరు రెట్లు ఎక్కువగా మీకు ఆస్తమా వచ్చే అవకాశం ఉంది.

3) ధూమపానం

సిగరెట్ పొగ వాయుమార్గాలను చికాకుపెడుతుంది.



ధూమపానం చేసేవారికి ఆస్తమా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా, గర్భధారణ సమయంలో ధూమపానం చేసిన తల్లులు కూడా ఆస్తమాతో బాధపడే అవకాశం ఉంది.

4) వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్

వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఉన్న కొంతమంది పిల్లలు పెద్దయ్యాక ఉబ్బసంతో బాధపడే అవకాశం ఉంది.

## అనారోగ్యం తో మహిళ మృతి



భద్రాదికోత్తగూడెం జిల్లా/గుండాల /అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

గుండాల మండలం లోని చింతలపాడు గ్రామానికి చెందిన గాందేర్ల జయమ్మ వయస్సు 60 అనారోగ్యం తో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం 7గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఘనంగా లడ్డు పులిహోర వేలం

- జాతర వేలం ఆదాయం రూ. 6 లక్షల 1 వేల రూపాయలు



పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 15 (అక్షరం న్యూస్)

పెద్దపల్లి జిల్లా దేవునిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో కార్తీక మాస బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఈరోజు ఆలయంలో లడ్డు, పులిహోర ప్రసాదాల అమ్మకం మరియు కొబ్బరికాయల అమ్మకం కోసం బహిరంగ వేలం నిర్వహించారని ఆలయ కార్యనిర్వాహణ అధికారి ముద్దసాని శంకర్ తెలిపారు.ఆయన వివరించిన ప్రకారం, లడ్డు%-%పులిహోర ప్రసాదాల వేలం రూ. 4,25,400, కొబ్బరికాయల అమ్మకం వేలం రూ. 1,75,600కు పూర్తయ్యాయి. ఈ రెండు వేలముల ద్వారా ఆలయానికి మొత్తం రూ. 6,01,000 ఆదాయం లభించిందని తెలిపారు. ఇట్టి బహిరంగ వేలంలో నాగులపల్లి లక్ష్మీనరసింహ విజేతగా నిలిచారని, ఈ కారక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామ ప్రజలు, అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారని ముద్దసాని శంకర్ వివరించారు.

## ఎన్టిపిసిలో వరస విజయాలతో బిఎంఎస్ దూకుడు... కోర్బాలో విజయం..



## రామగుండంలో సంబరాలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి లో ఉద్యోగుల గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో వరుస విజయాలతో బిఎంఎస్ దూకుడు కొనసాగిస్తోంది. రామగుండంలో ఐఎన్టీయూసీ పై విజయం సాధించి, రిహాండ్ లో ఏఐటీసీపై గెలుపొందిన బిఎంఎస్ బుధవారం కోర్బా ఎన్టిపిసి లో జరిగిన ఎన్నికల్లో సైతం విజయ బావుటా ఎగురవేసింది. మధ్యప్రదేశ్ లోని కోర్బాల్లో జరిగిన ఎన్నికల్లో బి ఎం ఎస్ కు 79 ఓట్లు ఐఎన్టీయూసీ 67 ఓట్లు వచ్చాయి. స్వల్ప ఓట్లతో మరోసారి విజయం దుందుభి మోగించింది నెలరోజుల వ్యవధిలో మూడు యూనియన్ ఎన్నికల్లో బిఎంఎస్ విజయం సాధించడంతో రామగుండం ఎన్ టి పి సి.. బి ఎం ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. సమాచారం అందుకున్న ఎన్టిపిసి రామగుండం గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ నాయకులు షాపింగ్ సెంటర్ వద్ద టపాకాయలు కాల్చారు. స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా గుర్తింపు యూనియన్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి కార్యదర్శి సాగర్ రాజు మాట్లాడుతూ ఎన్టిపిసి కార్మికులు బిఎంఎస్ పట్ల అచంచల విశ్వాసంతో ఉన్నారని అన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేస్తామని చెప్పారు ఈసారి మంచి వేతన సవరణ సాధించే దిశగా కష్టపడి పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ నాయకులు చర్ల సత్యనారాయణ రెడ్డి బండారి కనకయ్య పోగుల స్వామి బాధే అంజయ్య గాండ్ల కొమురయ్య రంజిత్ మహేష్ ఉపేందర్ రెడ్డి సత్తయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల పథకం..మంజూరు పాత్రల పంపిణీ

కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 15 అక్షరం న్యూస్:

మండలంలోని చిన్నరాత్ పల్లి, మొట్లపల్లి, కిష్టంపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను కాల్వ శ్రీరాంపూర్ మండల ఎంపీడీవో పూర్ణ చందర్ రావు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు గజనవేన సదయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు కాంగ్రెస్

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరి పంట కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు
- కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
- సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధ్రువీకరించాలి
- ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి

**వానాకాలం 2025 ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**




పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ -15 అక్షరం న్యూస్బీ

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు గల వరి పంటను మాత్రమే కొనుగోలు చేయాలని, ఎవరి దగ్గర నుంచి ఎటువంటి ఒత్తిడి వచ్చిన నాణ్యతలేని పంట కొనుగోలు చేయవద్దని అదనపు కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు సూచించారు. ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఓపిఎంఎస్ లో ట్యాబ్ ఎంట్రీ పూర్తి కావాలని అన్నారు. కోనుగోలు చేసిన పంటకు చెల్లింపులు రైతులకు 48 నుంచి 72 గంటల వ్యవధిలో గంటల్లో జరరుగుతాయని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్ఫాలిన్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు.. మొదలకు సామాగ్రి అందుబాటులో ఉందో లేదో పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామాగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. వాతావరణ శాఖ సూచనలు గమనించాలని, ఈ అంశాన్ని రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రాప్ బుకింగ్ ప్రకారం సన్న వడ్లు వేసిన రైతుల వివరాలు అందించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు సంచులకు రెడ్ ట్యాగ్, దొడ్డు వడ్ల సంచులకు గ్రీన్ కలర్ ట్యాగ్ వేయాలని అన్నారు. వరి కోతల ప్రకారం అవసరమైన కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కోతలు జరుగుతున్న నేపథ్యంలో హార్వెస్టర్లతో కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలని లేనిపక్షంలో రవాణా కాంట్రాక్టర్లకు కోత విధించడం జరుగుతుందని , ఈ అంశాన్ని స్పష్టంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ రవాణా శాఖ అధికారి ఆదేశించారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టెంట్, కుర్చీలు వేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన గన్నీ బ్యాగులను నాణ్యత తీసుకునే ముందే పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వరి పంట కొనుగోలు సమయంలో వరి రకం (సన్న, దొడ్డు), తేమ శాతం, శుభ్రం చేశారా వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు. వరి పంట నాణ్యత ప్రమాణాలు మనం రిజిస్టర్ లో స్పష్టంగా రాసుకోవాలని అన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాలపై వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి, లోపాలు ఏవైనా ఉంటే సవరించుకొని సమాధానం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, డీఎం మార్కెటింగ్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీమాల, అగ్రికల్చర్ ఏ.ఓ.లు,అధికారులు, పాల్గొన్నారు.

# నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి...

**ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్**

**రామగుండం నగరంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్లి**



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తోలి కలిసి రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించారు.గోదావరిఖని లోని సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల అభివృద్ధి పనులు, గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక నిర్మాణ పనులు, రామగుండం మసీదు టర్నింగ్, రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైల్వే స్టేషన్ ఎదురుగా జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా లిరామగుండం శాసనసభ్యులు గౌరవ శ్రీ ఎం ఎస్ రాజ్ ఠాగూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సమ్మక్క సారలమ్మ గద్దల అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి, ఆర్ ఎఫ్ సి ఎల్, ఎన్టిపిసి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.గోదావరి నది ఒడ్డున ఉన్న స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జంక్షన్ అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. మసీదు టర్నింగ్ పాయింట్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.అంతకుముందు రామగుండం మున్సిపల్ కార్యాలయంలో నగర అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ పై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల 8 లక్షల రూపాయల డీ.ఎం.ఎఫ్.టీ నిధుల ద్వారా నగరంలో 181 అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని, వీటికి సంబంధించి టెండర్ల ప్రక్రియ త్వరగా చేపట్టి పనులు గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రామగుండం నియోజకవర్గ పరిధిలో ఎన్టిపిసి సంస్థ సిఎస్ఆర్ నిధుల ద్వారా 8 కోట్ల 55 లక్షల రూపాయలతో 31 అభివృద్ధి పనులు మంజూరు చేసామని, వీటిలో చాలావరకు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్నాయని, అభివృద్ధి పనులకు నిధులు ఆటంకం లేనందున ఎక్కడ ఆలస్యం కాకుండా త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేలా అధికార యంత్రాంగం పనిచేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి డి బాలరాజు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యాసంస్థలలో విజ్ఞానమేల.. ఆకట్టుకున్న ప్రదర్శనలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని కృష్ణవేణి విద్యాసంస్థలలో బుధవారం విజ్ఞానమేల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి మంజుల శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కటింగ్ తో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. శ్రీ కృష్ణవేణి పాఠశాల ఆవరణలో వైజ్ఞానిక ప్రయోగాత్మకమైన ప్రయోగాలను తిలకించడం జరిగినది.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వైజ్ఞానిక భాషతో పాటు తెలుగు, హిందీ భాషలలో, ఉపన్యాసం ఇవ్వడం జరిగినది.కృష్ణవేణి పాఠశాల అకాడమిక్ ప్రిన్సిపాల్ యం. రామకృష్ణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులలో విద్యతోపాటు విద్యార్థులలో ఉన్నటువంటి వైజ్ఞానిక సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ కార్యక్రమము ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలియజేస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం మా కృష్ణవేణి విద్యాసంస్థలకే సాధ్యం అని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పోషకులు పాల్గొనడం మరియు విద్యార్థులు 100కు పైన ప్రయోగాత్మకమైన ప్రయోగాలు చేయడం చాలా సంతోషకరం అని తెలియజేస్తూ, చివరిసారిగా శ్రీమతి శ్రీ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంతగా విజయవంతం చేసినటువంటి కృష్ణవేణి విద్యాసంస్థల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ, పి.సత్యనారాయణ గా ఎన్ .రాజు రెడ్డి. శ్రీమతి సి.హెచ్ శైలజ ఉపాధ్యాయ బృందం ను అభినందించారు.





# ఘనంగా డా. ఏ పి జె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ...

- గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమం ...
- పాఠశాల ఆవరణంలో వ్యాసరచన, జి. కె. డ్రాయింగ్ పోటీల నిర్వహణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత రత్న, క్షిపణి శాస్త్రవేత్త పదకొండవ రాష్ట్రపతి డా. ఏ. పి. జె. అబ్దుల్ కలాం తొంబై నాలుగోవ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అడ్డగుంట్టపల్లి లోని శ్రీ రామ విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణంలో కలాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ పాఠశాల కరస్పాండంట్ సూర్యదేవర వెంకటేశ్వర్ రావు-జ్యోతిలు కలిసి కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విద్యార్థులకు ప్రపంచ విద్యార్థుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ మాట్లాడినారు.సాధారణ స్థాయి నుండి అసాధారణ అత్యున్నత స్థానానికి ఎదిగిన మహనీయులు మన దేశ పదకొండవ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త, భారత రత్న అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అని తెలిపారు. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరుగుతూ పేపర్ బాయ్ నుండి దేశ అత్యున్నత స్థానం రాష్ట్రపతి పదవి పొందదని దానికి కేవలం విద్యే కారణం అని తెలిపారు.




భారత రాష్ట్రపతి పదవికి ముందు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశాడని వివరించారు. భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచాడని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకొని దేశానికి సేవలను అందించే దిశగా బాగా చదవాలని ఆయన కోరారు.ఆ తరువాత గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్బంగా విద్యార్థులకు చేతులు శుభ్రంగా కడుకోవాలని శుభ్రత గురించి, ఆరోగ్యం గురించి తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో కలాం జీవిత చరిత్రపై, గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ల గురించి వ్యాసరచన, జి. కె.డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల సౌజన్యం తో ట్రస్ట్ ఆధ్వర్యంలో అడ్డగుంట్టపల్లి సెంటర్ లోని డా. ఏ పి. జె. అబ్దుల్ కలాం విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నాజిండ్దీన్, మాజీ కార్పొరేటర్ మేకల సమ్మయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ యాకుబ్ ఆరిఫ్, సాగర్ పాఠశాల కరస్పాండంట్ సూర్యదేవర వెంకటేశ్వర్ రావు-జ్యోతి లు ట్రస్ట్ నిర్వాహకులు దాసరి. స్వప్న మహేష్ లతో పాటు నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గయ్య పల్లి ప్రాథమిక పాఠశాలలో వ్యాసరచన చిత్రలేఖన పోటీలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి, అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల దుర్గయ్య పల్లి ఎన్టిపిసి నందు సమత గ్రంథాలయం ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ప్రథమ బహుమతి పవన్ ఏడవ తరగతి ద్వితీయ బహుమతి ఆకాష్ బిహారి ఎనిమిదవ తరగతి తృతీయ బహుమతి సంఘవి ఏడవ తరగతి విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి కింద 500 రూపాయలు నగదు ద్వితీయ బహుమతి 300 రూపాయల నగదు తృతీయ బహుమతి 200 రూపాయల నగదు పాఠశాల ఉపాధ్యాయురాలు రేణుక చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు ఏపీజే అబ్దుల్ కలాం గారు శాస్త్ర సాంకేతిక రంగంలో నిపుణులని భారతదేశానికి పేరు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని విద్యార్థులందరికీ ఆదర్శమని కొనియాడారు. ఉపాధ్యాయులు డాక్టర్ సాదిక్ పాషా మాట్లాడుతూ




సంపాదన శాశ్వతం కాదని ఏపీజే అబ్దుల్ కలాం గారు తన యొక్క సంపాదన మొత్తం దానధర్మాలకు ఇచ్చేశారని అగ్ని క్షిపణి పృథ్వీ క్షిపణి అనేక క్షిపణులను కనుక్కొని భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సమతా ఫౌండేషన్ చైర్మన్ నగేష్ మాట్లాడుతూ విద్యార్థులు జ్ఞానం



పెంచుకోవాలని వారిని ఉత్సాహపరచడం కోసం ఫౌండేషన్ నుంచి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు వంటివి నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమత గ్రంథాలయం చైర్మన్ ప్రమీల టీచర్ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు ప్రత్యేక వ్యక్తిత్వం గల గొప్ప వారు అని వారి జీవితం అందరికీ ఆదర్శ దాయకమని స్ఫూర్తిదాయకమని అన్నారు అంతే కాకుండా పేదరికం అనేది చదువుకు ఏమాత్రం అడ్డం కాదని నిరూపించిన గొప్ప వ్యక్తి అని విద్యార్థులందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు విద్యార్థుల కోసం అహర్నిశలు ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని పేర్కొన్నారు కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని పిలుపునిచ్చిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు ఆయన సేవలు ఎన్ని చెప్పినా తక్కువే అవుతుందని కొనియాడారు. వ్యాసరచన విజేతలను అభినందిస్తూ ప్రైజ్ మనీని వృధా చేయకుండా తమ విద్యాభ్యాసానికి ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రామగుండం నగర పాలక సంస్థ

- ఆన్ లైన్ ద్వారా ట్రేడ్ లైసెన్స్ పొందే విధానం

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం నగరపాలక సంస్థలో ఆన్లైన్ ద్వారా ట్రేడ్ లైసెన్స్ పొందే విధానాన్ని కమిషనర్ వివరించారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారంముందుగా స్మార్ట్ ఫోన్ / కంప్యూటర్ లో ఈ దిగువ చూపబడిన వెబ్ సైట్ లింక్ మీద క్లిక్ చేయాలి మొదటి దశ : మొబైల్ నెంబర్ ను ఓ టి పి ద్వారా ధృవీకరించుకోవడం జరుగుతుంది రెండవ దశ: వ్యాపార వివరాలు నమోదు చేసి అవసరమైన డాక్యుమెంట్లు అప్ లోడ్ చేస్తే చెల్లించాల్సిన ఫీజు ప్రదర్శిస్తుంది.మూడవ దశ: సబ్మిట్ మీట నొక్కిన తరువాత ధరఖాస్తు సంఖ్య జనరేట్ అవుతుంది. పేమెంట్ స్క్రీన్ కు తెరుచుకుంటుంది .నాలుగవ దశ : పేమెంట్ చేసిన తరువాత టి ఐ న్ నెంబర్ తో ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ జనరేట్ అవుతుంది. ఒక ఎస్ ఎం ఎస్ కూడా ధరఖాస్తుదారు మొబైల్ నెంబర్ కు వస్తుంది. ఆర్థిక సంవత్సరం ముగిసే%శీ%తవరకు అనగా మార్చి 31 వరకు చెల్లుబాటులో ఉంటుంది.ఐదవ దశ : చెల్లుబాటు గడువు ముగియడానికి ఒక నెల రోజుల ముందు రెన్యువల్ చేసుకోవలసి ఉంటుంది.టి ఐ న్ నెంబర్ తో ఆన్ లైన్ లో ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవచ్చుకొత్త ట్రేడ్ లైసెన్స్ ఎప్పుడయినా తీసుకోవచ్చు. ఐ డి ప్రూఫ్, ఆధార్ కార్డ్ , లీజ్ డీడ్ / లీగల్ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్స్ అవసరం.టపాకాయలు , స్వెట్టర్ల విక్రయాలు వంటి తాత్కాలిక వ్యాపారాలు చేసే వారు కూడా ఇదే తరహాలో ట్రేడ్ లైసెన్స్ తీసుకోవలసి ఉంటుంది

## అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టివేత

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -15(అక్షరం న్యూస్ )



ముస్తాబాద్ మండలకేంద్రం లో విధుతి సాయిబాబ ఇంటిలో తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్మడానికి అక్రమంగా నిల్వచేసిన 9 క్వింటాళ్ల రేషన్ బియ్యంను బుధవారం ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు సిబ్బంది తనిఖీ చేయగా నిలువ ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు అతని పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఒక ప్రకటన లో తెలిపారు. పేదలకు అందే పీడీఎస్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పశువులకుగాలి కుంట వ్యాధి నివారణ టీకా వేయించాలి

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబర్ 15 : జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రప్రభుత్వం ఆవులు, గేదెలు,బర్రెలకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలను బుధవారం మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ అసిఫా ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాల వేయడం జరిగింది. పశువులకు వ్యాధి నివారణ టీకాల కార్యక్ర మాన్ని పర్యవేక్షించడానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీ ధర్ రావు,డిస్టిక్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ దేవేందర్ లు పశువులకు టీకాలు వేసి, పశువుల హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు క్రమం తప్పకుండా పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు వేయించాలని వారు కోరారు

## అధ్వానంగా పారిశుద్ధ్యం, రోడ్లపై వెదజల్లుతున్న దుర్గంధం

- పట్టించుకోని అధికారులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) అక్టోబర్ 15: గ్రామ పంచాయతీలో పారిశుధ్యం కరువైంది. కొన్ని నెలలుగా డ్రైనేజీ క్లీన్ చేయకపోవడంతో మురుగు నీరంతా రోడ్లపై పారుతుంది. ఊరు గొప్ప పేరు దిబ్బ అన్న చందంగా అధికారుల పనితీరు కనిపిస్తుంది. ఫలితంగా ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్లపై మురుగునీరు పారడంతో రోగాలను వెదజల్లుతున్నాయి. పంచాయతీలో పెద్ద ఎత్తున పరిశుద్ధ కార్మికులు ఉన్నప్పటికీ ఈ మోరిని పట్టించుకున్న దాఖలాలు లేవు, కేవలం ప్రధాన వీధుల పైన మాత్రమే దృష్టి మళ్లించిన పారిశుధ్య కార్మికులు,పంచాయతీ అధికారులు గ్రామంలోని పలు వాడల్లో దృష్టి సారించకపోవడంతో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. పంచాయతీలోని నాలుగో వార్డులో గత కొంతకాలంగా మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. ఇదే పరిస్థితి కొనసాగినట్లయితే ప్రజలు దవఖాన బాట పట్టాల్సిందే. దీనికి తోడు ఇటీవల ఓ కాంట్రాక్టర్ నిర్మించిన డ్రైనేజీ కూలిపోవడంతో కూడా మరి కొంత ఇబ్బంది కలుగుతుంది. ప్రభుత్వం పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి రోగాలు ప్రబలకుండా చూడాలని అధికారులను ఆదేశిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు ఆ దిశగా కృషి చేయకపోవడం బాధాకరం. ఇప్పటికైనా అధికారులు తక్షణమే దృష్టి సారించి డ్రైనేజీలను క్లీన్ చేయాలని స్థానికులు కోరుతున్నారు

## అభివృద్ధి పనులపై ఎన్టీపీసీ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి ఎస్ ఆర నిధులతో చేపట్టిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని అభివృద్ధి పనుల విషయంలో జ్యోతి నగర్ లోని వీఐపీ గెస్ట్ హౌస్ లో బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని ఎన్టీపీసీ పరిసర ప్రాంతాల్లో రోడ్లు, డ్రైన్లు, వీధి లైట్లు మరియు ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేశారు.అధికారులు చేపట్టిన పనుల వివరాలు సవివరంగా తెలుసుకుని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు సమర్ధవంతంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. దీపావళి ఏర్పాట్లపై చర్చించారూఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు ఆసిఫ్ భాషా పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ శతాబ్ది గోదావరిఖని ఆధ్వర్యంలో ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమంలో బుధవారం

గంట సత్తయ్య డైరెక్టర్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ శతాబ్ది గోదావరిఖని ప్రతినిధులు సందర్శించి వారి సోషల్ ఈవెంట్స్ సందర్భంగా ఆశ్రమ వాసులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి శతాబ్ది లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ సురేందర్ రెడ్డి, సెక్రటరీ లయన్ ఊర సమ్మిరెడ్డి, ట్రెజరర్ లయన్ ఉట్ల శ్రీనివాస్ రెడ్డి,మరియు కోఆర్డినేటర్ లయన్ కంకణాల ముకుంద రెడ్డి, మిగతా లయన్స్ క్లబ్ నెంబర్ హాజరైనారు. ఈ కార్యక్రమము డైరెక్టర్లు ఎల్ మాధవ రెడ్డి, బట్టల వెంకటయ్య గౌడ్, ఆకిరెడ్డి రామచందర్ రావు, జాకా సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాసరావు మరియు ఆశ్రమ సలహాదారుడు శ్రీ సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు, త్రాగునీరు, విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

- పాల్వంచ పట్టణ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పనులు పూర్తిస్థాయిలో చేపట్టాం.
- ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు
- పాల్వంచ పట్టణంలో రూ 1 కోటి 7 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ/ అక్టోబర్ 15/ అక్షరం న్యూస్: పాల్వంచ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట, మున్సిపల్ కార్యాలయం రోడ్, బీసీఎం రోడ్, ఇందిర కాలనీ, నెహ్రూ నగర్ ప్రాంతాలలో రూ 1 కోటి 7 లక్షల నిధులతో సీసీ రోడ్లు, సిసి డ్రైన్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ప్రతి బస్తీలో రోడ్లు డ్రైన్ ల నిర్మాణ పనులు పై పూర్తిస్థాయిలో దృష్టి సారించి నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. రహదారులు త్రాగునీరు విద్యుత్ సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపించి తీరుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని ,ఒక్కొక్కటిగా ప్రతి పనిని పూర్తి చేసి తీరుతామని తెలిపారు. పాల్వంచ కొత్తగూడం మున్సిపాలిటీలు కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకున్నామని, కార్పొరేషన్ ఏర్పాటుతో నగరాలకు దీటుగా పాల్వంచ మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధారా ప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే. సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.సాబీర్ పాషా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వీ పద్మజ, డీ సుధాకర్, నిమ్మల రాంబాబు ఇట్టి వెంకట్రావు, నాయకులు శనగారపు శ్రీనివాసరావు వైయస్ గిరి సీపీఐ, వల్లపు యాకయ్య, గౌస్, %బాూ% రెహమాన్, కరీం, రమేష్, గణేష్, ఆదినారాయణ, పాల్వంచ ఎస్సై, ఎలక్ట్రికల్ ఏడిఈ, ఇరిగేషన్ డిఈ, పట్టణ ఆర్ఐ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ భారతి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు తిరుపతి గౌడ్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




తిరుపతి గౌడ్ కు లీడ్ ఇండియా బెస్ట్ టీచర్ అవార్డు

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

విద్యారంగంలో రెండు దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందిస్తున్న సందర్భంగా విశ్వ భారతి విద్యాసంస్థల హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ కు లీడ్ ఇండియా ఆర్గనైజేషన్ బుధవారం డాక్టర్ అబ్దుల్ కలాం జన్మదిన సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సత్కరించింది. రవీంద్రభారతిలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అతిధులు నాసా శాస్త్రవేత్త సతీష్ రెడ్డి చేతు ల మీదుగా లీడ్ ఇండియా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించారు. ఈ అవార్డు రావడం పట్ల విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ,సెయింట్ జోసెఫ్ హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసి, అభినందనలు తెలిపారు .

## శర్వానంద్‌తో శ్రీను వైట్ల తదుపరి మూవీ

శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దాంతో మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ ను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అతి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తుందని, వచ్చే యేడాది ప్రారంభంలో ఇది సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు. మరి శర్వా




– శ్రీను వైట్ల తొలి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాతో మరోసారి వీరిద్దరూ సక్సెస్ ట్రాక్ ఎక్కుతారేమో చూడాలి.

## టీవీ షోలో పెళ్లి చేసుకున్న అవికాపై విమర్శలు

**ఇవి వస్తాయని ముందే తెలుసన్న నటి**



చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ ఇటీవలే తన ప్రియుడు మిళింద్ చద్వానీని పెళ్లాడిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ఓ టీవీ రియాలిటీ షోలో పెళ్లి చేసుకోవడంతో పలు విమర్శలు ఎదురయ్యాయి. ఆమె వెడ్డింగ్



లుక్‌పై కూడా నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. తాజాగా దీనిపై ఈ జంట ఘాటుగా స్పందించింది. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనేది తనకు చిన్నప్పటి కోరిక అని అవికా అన్నారు. తన నిర్ణయం సరైనదేనని చెప్పారు. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయాన్ని మిళింద్‌కు తెలిపినప్పుడు తను అంగీకరించాడు. ప్రజలు విమర్శిస్తారని ముందే చెప్పాడు. డబ్బు కోసమే అలా చేస్తున్నామని విమర్శలు వస్తాయని తెలిపాడు. కానీ, నా నిర్ణయంపై మేమిద్దరం సంతోషంగానే ఉన్నాం. మిళింద్ అంగీకరించడమే నాకు ముఖ్యం. ప్రజల గురించి పట్టించుకోను. ఇక నా పెళ్లి తంతు మొత్తం సంప్రదాయంగా జరిగింది. అందుకే కొందరు నా వెడ్డింగ్ లుక్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. ఒకవేళ ఈ ట్రోల్స్ నా భర్త లుక్స్‌పై వచ్చిఉంటే నేను బాధపడేదాన్ని.. ఎందుకంటే ఆయన లుక్‌ను నేను డిజైన్ చేశాను. అలా రానందుకు ఆనందంగా ఉందని అవికా అన్నారు. ఇక టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవడంపై వచ్చిన విమర్శలను ఉద్దేశిస్తూ.. అవికా భర్త మిళింద్ మాట్లాడారు. ఈరోజుల్లో కనీసం 50 మంది ఫొటోగ్రాఫర్లు, వీడియో రికార్డు చేసేవారు లేకుండా ఏ పెళ్లి జరగడం లేదన్నారు. అందరి పెళ్లిళ్లలో ఇలాంటివి కామన్ అన్నారు. అవికా మంచి ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇక ఓ హిందీ రియాలిటీ షోలో సెప్టెంబర్ 30న వీరి వివాహం జరిగిన విషయం తెలిసిందే.

## మహాభారత్ కర్ణుడు పంకజ్ ధీరజ్ మృతి

ప్రముఖ దర్శక, నిర్మాత బి.ఆర్. చోప్రా తెరకెక్కించిన బుల్లితెర ధారావాహిక 'మహాభారత్'లో కర్ణుడి పాత్రను పోషించిన పంకజ్ ధీర్ (68) కాన్సర్ తో బుధవారం కన్నుమూశారు. భారతీయ టెలివిజన్ రంగంలో పంకజ్ ధీర్ కు మంచి గుర్తింపు ఉంది. 'మహాభారత్' సీరియల్ లో కర్ణుడి పాత్రతో ప్రతి ఒక్కరికీ చేరువైన పంకజ్ 'మహా భారత్' తర్వాత 'చంద్రకాంత, ది గ్రేట్ మరాఠా, యుగ్, బధో బాహు'లో నటించారు. అలానే హిందీ చిత్రాలు 'సడక్, సోల్జర్, బాద్ షా' లో యాక్ట్ చేశారు. నటుడిగానే కాకుండా సినిమా రంగంలో ఎంటర్ పెన్యూర్ గానూ తన సత్తా చాటే ప్రయత్నం చేశారు పంకజ్ ధీర్. 2006లో ముంబైలోని జోగేశ్వరి లో తన సోదరుడు సట్లుజ్ ధీర్ తో కలిసి విశగే స్టూడియోజ్ ను ఏర్పాటు చేశారు. అలానే 2010లో మహాభారత్ లోని తన తోటి నటుడు గుఫీ పెయింటర్ తో కలిసి అభినయ్ యాక్టింగ్ అకాడమిని ప్రారంభించారు. పంకజ్ ధీర్ కుమారుడు నికితిన్ ధీర్ కూడా నటుడే కావడం విశేషం. అతను 'చెన్నయ్ ఎక్స్‌ప్రెస్, షేర్షా ' వంటి చిత్రాలలో నటించాడు. టీవీ నటి క్రతికా సెంగర్ ను వివాహం చేసుకున్నాడు.



## సాయిదుర్గా తేజ్.. సంబరాల ఏటిగట్టు

**బర్త్‌డే విషెష్‌గా ఫస్ట్ గ్లింప్స్ విడుదల**




సాయిదుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎస్.వై.జి' (సంబరాల ఏటిగట్టు). ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. రోహిత్.కె.పి దర్శకత్వం వహిస్తున్నారు. సాయి దుర్గాతేజ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'అసుర సంధ్యవేళ మొదలైంది.. రాక్షసుల ఆగమనం..' అంటూ సాయి దుర్గాతేజ్ పవర్‌ఫుల్ డైలాగుతో ఆకట్టుకున్నారు. 'విరూపాక్ష' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత టాలీవుడ్ హీరో సాయిదుర్గతేజ్ శక్తిమంతమైన పాత్రలో నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. ఈ సినిమాకు రోహిత్ కె.పి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రైమ్ షో ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై కె.నిరంజన్‌రెడ్డి, చైతన్యరెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.సాయి ధరమ్ పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి అతడికి బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. ఫస్ట్ గ్లింప్స్‌ను వదిలారు. సాయి తేజ్ ఇందులో బాలీ అనే పాత్రలో కనిపించబోతున్నాడు. 125కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఐశ్వర్యలక్ష్మీ కథానాయికగా నటిస్తుండగా. జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## శివలో చైను లాగే సీన్ అద్భుతం

కొన్ని సినిమాలు మన మనసుల్లో చెరగని ముద్ర వేస్తాయి. రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'శివ' అలాంటి సినిమానే అని ప్రముఖ ఫిల్మ్ మేకర్ అశుతోష్ గోవారికర్ అన్నారు. ముఖ్యంగా సినిమా ప్రారంభ సన్నివేశాలు, హీరో నాగార్జున నటన, సైకిల్ చైన్ లాగే సీన్‌లు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. నవంబర్ 14న 'శివ' రీరిలీజ్ కానున్న సందర్భంగా సినిమాపై అశుతోష్ గోవారికర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇందులో నాగార్జున నటన అదుర్స్.



## గుండెపోటుతో పిచ్‌పై కుప్పకూలిన ఆటగాడు

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతూ ఓ బౌలర్ పిచ్‌పై కుప్పకూలిపోయి మరణించాడు. ఈ ఘటన మొరాదాబాద్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో జరిగింది. అహ్మర్ ఖాన్ అనే బౌలర్ మ్యాచ్ లాస్ట్ బాల్ వేసి తన జట్టును గెలిపించి గుండెపోటుతో కన్నుమూశాడు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. క్రికెట్ ఆడుతూ ఓ బౌలర్ పిచ్‌పై కుప్పకూలిపోయి మరణించాడు. ఈ ఘటన మొరాదాబాద్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో జరిగింది. అహ్మర్ ఖాన్ అనే బౌలర్ మ్యాచ్ లాస్ట్ బాల్ వేసి తన జట్టును గెలిపించి గుండెపోటుతో కన్నుమూశాడు. బిలారి చక్కెర మిల్లు మైదానంలో యూపీ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ టోర్నీని నిర్వహించారు. ఈ టోర్నీలో మొరాదాబాద్, సంభాల్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. మొరాదాబాద్ తరపున అహ్మర్ ఖాన్ ఆడాడు. మొరాదాబాద్ మొదట బ్యాటింగ్ చేసి ఒక లక్ష్యం నిర్ణయించగా.. తర్వాత సంభాల్ జట్టు ఆ లక్ష్యాన్ని ఛేదించడానికి బాటింగ్ చేసింది. చివరి ఓవర్‌లో నాలుగు బంతుల్లో 14 పరుగులు చేస్తే సంభాల్ విజేతగా నిలుస్తుంది. అయితే లాస్ట్ ఓవర్‌ను ఎడమచేతి వాటం పేసర్ అహ్మర్ ఖాన్ వేశాడు. చివరి ఓవర్‌ను అతడు కట్టుదిట్టంగా వేయడంతో 11 పరుగుల తేడాతో మొరాదాబాద్ జట్టు విజేతగా నిలిచింది. ఇక ఈ మ్యాచ్‌లో అహ్మర్ ఖాన్ లాస్ట్ బాల్ వేసిన తరువాత పిచ్‌పై కూర్చుకున్నాడు. అయితే శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ.. వెంటనే కుప్పకూలాడు. తోటి ప్లేయర్స్, అలాగే గ్రౌండ్‌లో అందుబాటులో ఉన్న వైద్యుడు.. అహ్మర్ ఖాన్‌కి సీపీఆర్ అందించారు. అతడిలో కొంచెం కదలిక రావడంతో.. వెంటనే అంబులెన్స్‌లో దగ్గర్లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతడిని పరీక్షించిన డాక్టర్లు.. అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు తెలిపారు. దీంతో అప్పటి వరకూ ఎంతో సంతోషంగా ఉన్న ప్లేయర్స్.. ఈ ఘటనతో తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# టీమ్ఇండియాకు కొలిసొస్తుందా?




మహిళల ప్రపంచకప్ 2025లో శ్రీలంక- న్యూజిలాండ్ మధ్య మంగళవారం జరిగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే వర్షం కురవడంతో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేయలేకపోయింది. దీంతో మ్యాచ్?ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటన చేశారు. ఇక ఇరు జట్లు తలా ఒక పాయింట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టు 6 వికెట్ల నష్టానికి 258 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. అయితే లంక ఇన్నింగ్స్ అనంతరం న్యూజిలాండ్ ఛేజింగ్ ప్రారంభించేలోపే స్టేడియంలో మళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్?కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో మ్యాచ్ క్యాన్సిల్ అయ్యింది. ఇక ఈ మ్యాచ్ రద్దవడంతో శ్రీలంక 2 పాయింట్లతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. ఇప్పటిదాకా శ్రీలంక గెలుపు నమోదు చేయలేదు. నాలుగు మ్యాచ్‌ల్లో రెండు ఓడగా, ఇంకా రెండు మ్యాచ్?లు రద్దు అయ్యాయి. మరోవైపు న్యూజిలాండ్ 3 పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. అయితే ఈ మ్యాచ్ రద్దు అవ్వడం ఈ రెండు జట్లకు భారీ దెబ్బకొట్టినట్లైంది.అయితే టోర్నీలో ప్రస్తుతం భారత్- కివీస్? మధ్య సెమీస్ రేసు రసవత్తరంగా ఉంది. తాజాగా మ్యాచ్ క్యాన్సిల్ అవ్వడంతో శ్రీలంకకు సెమీఫైనల్ అవకాశాలు కష్టమయ్యాయి. మరోవైపు కివీస్? కూడా సెమీస్ ఛాన్స్?లు సంక్లిష్టం చేసుకుంది. ఇది భారత్?కు ఒక రకంగా మంచి అవకాశం. టీమ్ఇండియా తమ తదుపరి మ్యాచ్?ల్లో అన్నింట్లో నెగ్గితే 10 పాయింట్లు వస్తాయి. ఒకవేళ కివీస్ ఇకపై ఆడే 3 మ్యాచ్?ల్లో విజయం సాధిస్తే 9 పాయింట్లే అవుతాయి. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ ఏటంటే? భారత్- కివీస్ మధ్య కూడా ఒక మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన వాళ్లకు సెమీ ఫైనల్?కు చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి.ఈ మ్యాచ్‌లో శ్రీలంక బ్యాటింగ్ ఎంచుకొని నిలక్షి డి సిల్వా (55 పరుగులు నాటౌట్, 28 బంతుల్లో) మెరుపులు మెరిపించింది. కేవలం 26 బంతుల్లోనే 50 పరుగులు మార్క్ అందుకుంది. ఈ క్రమంలో వరల్డ్?కప్ టోర్నమెంట్‌లో వేగవంతమైన అర్ధశతకం సాధించింది. ఇందులో 7 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. కెప్టెన్ చమరి అటపట్టు (53 పరుగులు) అర్ధశతకం సాధించింది. దీంతో 6 వికెట్లకు లంక 258 పరుగులు చేసింది. కెప్టెన్ అటపట్టు, యువ బ్యాటర్ విశ్మీ గుణరత్నె (42)తో కలిసి 101 పరుగుల భాగస్వామ్యం నిర్మించింది. హాసిని పెరెరా కూడా 44 పరుగులతో జట్టుకు మద్దతు ఇచ్చింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే అటాపట్టు అద్భుతమైన కవర్ డ్రైవ్‌తో ప్రారంభించి తన ధోరణి స్పష్టంచేసింది. తొలి విజయానికై ఎదురుచూస్తున్న శ్రీలంక టాప్‌ఆర్డర్‌లో వ్యూహాత్మక మార్పు చేసింది. 20 ఏళ్ల గుణరత్నెను కెప్టెన్‌తో కలిసి ఓపెనింగ్‌కు పంపింది, ఆ నిర్ణయం విజయవంతమైంది.

# విరాట్ స్టైల్‌కు అభిమానులు ఫిదా




భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ప్రారంభానికి వారం రోజుల కంటే తక్కువ సమయం ఉంది. అంతకుముందు, విరాట్ కోహ్లీ భారతదేశానికి తిరిగి వచ్చాడు, ఇక్కడి నుంచి అతను ఇతర భారత ఆటగాళ్లతో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్తాడు. కింగ్ కోహ్లీని మంగళవారం నాడు న్యూఢిల్లీ విమానాశ్రయంలో చూశారు, అక్కడ అతనిని ఘనంగా స్వాగతించారు. విమానాశ్రయంలో విరాట్ నల్లటి చొక్కా, తెలుపు ప్యాంటులో కనిపించాడు, అతని ఈ లుక్ ఫోటో బాగా వైరల్ అవుతోంది. విరాట్ కోహ్లీ న్యూఢిల్లీ విమానాశ్రయంలో కనిపించగానే అభిమానులు ఎగబడ్డారు. అందుకే అతని నల్ల చొక్కా, తెలుపు ప్యాంటు ఫోటోను ఫ్యాన్స్ షేర్ చేస్తున్నారు. %ఖూూ% 2025 ముగిసిన తర్వాత విరాట్ కోహ్లీ తన పిల్లలు, భార్యతో కలిసి లండన్ వెళ్లారు. ఇప్పుడు ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లేందుకు టీంతో కలిసేందుకు లండన్ నుంచి వచ్చారు. అతను గత సంవత్సరం %ట%20 ఫార్మాట్ నుంచి,టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. నివేదిక ప్రకారం, భారత జట్టు 2 వేర్వేరు ఫార్మాట్‌లలో ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. కొంతమంది ఆటగాళ్ళు ఉదయం, మిగిలిన ఆటగాళ్ళు సాయంత్రం టిక్కెట్లు దొరికాయి. వారు వేర్వరు టైంలలో ఆస్ట్రేలియా విమానాన్ని పట్టుకుంటారని చెప్పారు. టీమ్ ఇండియా ఇక్కడి నుంచి నేరుగా పెర్త్ వెళ్తుంది, అక్కడ అక్టోబర్ 19న భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మొదటి వన్డే మ్యాచ్ జరగనుంది.రిటైర్మెంట్ ఊహాగానాల మధ్య, విరాట్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తర్వాత మొదటిసారిగా వన్డే మ్యాచ్ ఆడుతున్నాడు. కొద్ది రోజుల క్రితం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టును ప్రకటించినప్పుడు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ప్రపంచ కప్ 2027లో ఆడటంపై ఎటువంటి స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు.ఈ వన్డే సిరీస్‌కు శుభ్‌మన్‌గిల్ భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. చాలా కాలం తర్వాత రోహిత్ శర్మ ఈ వన్డే సిరీస్‌లో బ్యాట్స్‌మెన్‌గా కనిపిస్తాడు. గిల్ వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం ఇదే మొదటిసారి. ఇటువంటి పరిస్థితిలో 2027 ప్రపంచ కప్ కోసం విరాట్- రోహిత్ పట్ల చీఫ్ సెలెక్టర్ల వైఖరి ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల కెరీర్‌కు మంచి సంకేతం కాదని విశ్లేషకులు అంటున్నారు.





# విరాట్ కోహ్లీ రెండు సెంచరీలు చేస్తాడు

**మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ జోస్యం**



ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దుమ్మురేపుతాడని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ జోస్యం చెప్పాడు. కోహ్లీతో పాటు రోహిత్ శర్మ ఆటను చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడని తెలిపాడు. ఫిట్‌నెస్ విషయంలో విరాట్ కోహ్లీకి తిరుగులేదని చెప్పాడు. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనతో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ మైదానంలోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. ఐపీఎల్ తర్వాత ఈ ఇద్దరూ ఆటగాళ్లు మైదానంలోకి బరిలోకి దిగుతున్నారు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా ఈ ఇద్దరూ ఆటగాళ్లు సన్నదమవుతున్నారు. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ పర్యటన కోసం భారత జట్టు బుధవారం ఆస్ట్రేలియా ఫ్లైట్ ఎక్కనుంది.తాజాగా ఈ సిరీస్ గురించి మాట్లాడిన హర్భజన్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'విరాట్ కోహ్లీ ఫామ్ గురించి ఎలాంటి ఆందోళన అవసరం లేదు. ఆట విషయంలో అతను ఎంతో పర్‌ఫెక్ట్. జట్టులో అతనే అత్యంత ఫిట్టెస్ట్ క్రికెటర్. ప్రస్తుతం అతనితో కలిసి ఆడుతున్న వారిలో చాలా మంది కంటే కూడా కోహ్లీ ఫిట్‌గా ఉన్నాడు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌లో కోహ్లీ ఫిట్టెస్ట్ ప్లేయర్ అని నిస్సందేహంగా చెప్పొచ్చు. అతని ఆట కోసం ఎదురుచూస్తున్నా. విరాట్ కోహ్లీ మరింత కాలం వన్డేల్లో కొనసాగాలని కోరుకుంటున్నా. ఆస్ట్రేలియా కోహ్లీకి ఇష్టమైన ప్రదేశం. అక్కడ టన్నుల కొద్దీ పరుగులు రాబట్టాడు. మరోసారి రాణిస్తాడని నమ్మకంగా ఉన్నా. మూడు మ్యాచ్‌ల్లో కనీసం రెండు సెంచరీలు చేస్తాడని ఆశిస్తున్నా. రోహిత్ కూడా మంచి ప్రదర్శన చేసి జట్టు విజయానికి తోడ్పడాలని కోరుకుంటున్నా.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609